

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY





గౌరవ వందనం స్వీకరిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్, చిత్రంలో సీఎస్ విజయానంద్, డీజీపీ ద్వారకా తిరుమలరావు





జాతీయ జెండా ఎగురవేస్తున్న కలెక్టర్ బాలాజీ



మచిలీపట్నం పరేడ్ గ్రౌండ్‌లో గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ బాలాజీ, చిత్రంలో జేసీ గీతాంజలి శర్మ, ఎస్పీ గంగాధరరావు తదితరులు

- రూ.1,089 కోట్ల అంచనాలతో అభివృద్ధి పనులు
- పోర్టు, గిలకలదిండి హార్బర్ పనులు ముమ్మరం
- గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ డీకే బాలాజీ
- 541 మంది అధికారులు, ఉద్యోగులకు సేవాపత్రాల అందజేత

అందరి సహకారంతో జిల్లా సమగ్రాభివృద్ధి

40,559 మంది రైతులకు రూ.60 కోట్ల పంటల పరిహారం

2,36,934 మందికి రూ.101 కోట్ల ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : అందరి సహకారంతో జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. గణతంత్ర దినోత్సవం మచిలీపట్నం పోలీస్ పరేడ్ గ్రౌండులో ఆదివారం ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. పోలీస్ దళాల నుంచి ఎస్పీ ఆర్.గంగాధరరావుతో కలసి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా ప్రగతి నివేదికపై ఆయన ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జిల్లా అన్ని విభాగాల్లో ముందంజలో ఉందని తెలిపారు. పీఎంకిసాన్ పథకం ద్వారా ఈ ఏడాది 2.24 లక్షల మంది రైతులకు రూ.45 కోట్లను అందించామన్నారు. గతేడాది ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో భారీ వర్షాలు, బుడమేరు వరదల కారణంగా పంటలు కోల్పోయిన 40,559 మంది రైతులకు రూ.60 కోట్ల పంట నష్టపరిహారం త్వరితగతిన ఇచ్చామన్నారు. జిల్లాలో ఎన్టీఆర్ భరోసా కింద 2,36,934 మందికి ప్రతి నెలా ఒకటో తేదీన సామాజిక పింఛన్ల నిమిత్తం రూ.101 కోట్లను అందజేస్తున్నామని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో 61.68 లక్షల పనిదినాలను కల్పించి, రూ.161.21 కోట్లను కూలీలకు చెల్లింపులు చేశామన్నారు. మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.1,089 కోట్ల అంచనాలతో జిల్లాలో సిమెంటు రోడ్లు, గోకులాలు, శ్మశానవాటికల అభివృద్ధి, పాఠశాలల ప్రహరీల నిర్మాణం తదితర పనులు చేయడంతోపాటు గుంతలులేని రహదారులను తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. మచిలీపట్నం పోర్టు, గిలకలదిండి హార్బర్ మిగతా 6లో..

- జాతీయ జెండా ఎగురవేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్
- వేడుకలకు హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్ తదితరులు

మువ్వన్నెల రెపరెపలు

బెజవాడలో ఘనంగా గణతంత్ర వేడుకలు



గణతంత్ర వేడుకల్లో సీఎం చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్

విజయవాడ, జనవరి 26(ఆంధ్రజ్యోతి): గణతంత్ర వేడుకలు విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఆదివారం ఘనంగా జరిగాయి. గవర్నరు అబ్దుల్ నజీర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి సీఎం చంద్రబాబు దంపతులు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, కొలుసు పార్థసారధి, సీఎస్ విజయానంద్, డీజీపీ సీహెచ్ ద్వారకాతిరుమలరావు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్‌సింగ్ ఠాగూర్, న్యాయమూర్తులు హాజరయ్యారు. తొలుత సాయుధ దళాల నుంచి గవర్నరు నజీర్ గౌరవ వందనం స్వీకరించారు. కవాతులో ఇండియన్ ఆర్మీ, యూత్ రెడ్‌క్రాస్, ఏపీఎస్పీ మూడో బెటాలియన్(కాకినాడ), భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, సీఆర్పీఎఫ్, సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలల విద్యార్థులు, తమిళనాడు స్పెషల్ పోలీసు, ఎన్‌సీసీ బాలికలు, ఏపీఎస్పీ 16వ బెటాలియన్(విశాఖపట్నం), ఎన్‌సీసీ బాలురు, ఏపీఎస్పీ బ్రాస్‌బ్యాండ్, ఇండియన్ ఆర్మీ బ్యాండ్, రాష్ట్ర స్పెషల్ పోలీస్ బ్యాండ్ వారు పాల్గొన్నారు. ఐపీఎస్ అధికారి అంకిత సురానా పరేడ్ కమాండర్‌గా వ్యవహరించారు. ఈ కవాతు క్రమ శిక్షణ, నిబద్ధత, దేశభక్తిని ప్రదర్శించింది. ఈ కవాతులో ఇండియన్ ఆర్మీ, తమిళనాడు స్పెషల్ పోలీసులు, సాంఘిక సంక్షేమశాఖ గురుకుల పాఠశాలల విద్యార్థుల కంటింజెంట్లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. ఎన్‌సీసీ బాలుర కంటింజెంట్‌కు ప్రత్యేక బహుమతిని అందజేశారు. కంటింజెంట్లకు నేతృత్వం వహించిన అధికారులు ఈ బహుమతులను గవర్నరు నుంచి అందుకున్నారు.




మచిలీపట్నం ఒకటో డివిజన్ ఓల్డ్ హౌసింగ్ బోర్డు కాలనీలో పారని మురుగు

సమస్యలపై అక్షర యుద్ధం

- రేపు విజయవాడ 13వ డివిజన్, మచిలీపట్నం ఒకటో డివిజన్‌లో సమస్యలపై సదస్సులు
- 'అక్షరం అండగా.. పరిష్కారమే అజెండాగా' ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో ఏర్పాటు
- ఆయా డివిజన్లలో సమస్యలతో సతమతమవుతున్న ప్రజలు

కృష్ణానది చెంతనే ఉన్నా.. వారికి పూర్తి స్థాయిలో తాగునీరు అందించలేని పరిస్థితి. పక్కనే నది పారుతున్నా ఎక్కడో గుణదల గంగిరెద్దుల దిబ్బ నుంచి కృష్ణా నీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి. పోనీ అవైనా సరిపడా వస్తున్నాయా అంటే అదీ లేదు. దీంతో విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని 13వ డివిజన్ వాసులు తాగునీటి కోసం అల్లాడిపోతున్నారు. దీనికితోడు వరదనీటి మళ్లింపు కాల్వలు (స్టామ్ వాటర్ డ్రెయిన్లు) లేకపోవటం వల్ల వర్షపు నీరు బయటకు వెళ్లడం కష్టంగా మారింది. నీరు రోడ్లపై రోజుల తరబడి నిలిచిపోతుంది. ఫలితంగా గుంతలు పడి రోడ్లు దెబ్బతింటున్నాయి. వీటిపై ప్రయాణం నరకంగా మారింది. భూగర్భ మురుగునీటి పారుదల (యూజీడీ) వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల కాలనీల్లో మురుగు ఎగదన్నుతోంది. దోమల నివారణా చర్యలు లేకపోవడం వల్ల దోమల బెడద.. కుక్కల స్వైరవిహారం వంటి సమస్యలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

- కృష్ణాజిల్లా మచిలీపట్నం 1వ డివిజన్‌లోని ఓల్డ్ హౌసింగ్ బోర్డు కాలనీ, న్యూ హౌసింగ్ బోర్డు కాలనీ, సోమలీల, దేవుడిచెరువు, ఆనందపేట, పీకేఎం కాలనీల్లో సమస్యలు తిష్టవేశాయి. అధ్వానంగా రోడ్లు, పారుదలలేని మురుగు, కనీస వసతులు కరువైన పార్కు, వెలగని వీధి దీపాలతో ఆయా కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీరి సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చేందుకు 'ఆంధ్రజ్యోతి' నడుం బిగించింది. ఈ నెల 28 (మంగళవారం)న విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని 13వ డివిజన్‌లో, మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఒకటో డివిజన్‌లో 'అక్షరం అండగా.. పరిష్కారమే అజెండాగా' ఆంధ్రజ్యోతి సదస్సులు నిర్వహించనుంది. ఈ సదస్సుల్లో ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుని అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించడమే దీని లక్ష్యం.





విజయవాడ ఎన్ఎస్ఎం రోడ్డులో బ్రహ్మంగారి గుడి ఎదురు కాల్వలోకి జారిన రోడ్డు మార్జిన్‌లు

ఆదాయం తెచ్చుకుంటారా! కట్టబెట్టేస్తారా?

పీఎన్‌బీఎస్‌కు ఎదురుగా ఎన్‌హెచ్-65 వెంబడి ఖరీదైన ఆర్టీసీ స్థలం

2015లో కారుచౌకగా బీవోటీ విధానంలో ప్రైవేటు వ్యక్తికి లీజుకు అప్పగింత

- కమర్షియల్‌గా వినియోగించడంతో రూ. కోట్లు సంపాదించిపెట్టిన స్థలం
- మరికొద్ది రోజుల్లో ముగియనున్న పదేళ్ల లీజు కాలపరిమితి
- మళ్లీ కారుచౌకగా దక్కించుకునేందుకు ప్రయత్నాలు
- ఆ స్థలం వ్యవహారంపై కమిటీ వేసిన ఆర్టీసీ

భారీగా ఆదాయం వచ్చే ఆర్టీసీ స్థలాన్ని కారుచౌకగా కట్టబెట్టారు. ఆర్టీసీకి అత్తెసరు ఆదాయం వస్తుంటే.. లీజుదారుడికి మాత్రం కోట్ల రూపాయలు కురిపిస్తోంది. కమర్షియల్‌గా భారీ ఆదాయాన్ని తెచ్చిపెట్టే ఆ స్థలాన్ని అప్పట్లో ఉన్నతాధికారులు కొందరి ఒత్తిళ్ల కారణంగా ప్రైవేటు వ్యక్తికి లీజుకు ఇవ్వాల్సి వచ్చింది. అతి త్వరలో దీని లీజు గడువు ముగియనుంది. దీన్ని మళ్లీ ఏదో ఒక రకంగా దక్కించుకునేందుకు పాత లీజుదారుడు తన ప్రయత్నాలు ఓ వైపు బలంగా చేస్తున్నాడు. మరోవైపు ఆర్టీసీ అధికారులు లీజు గడువు ముగుస్తున్న నేపథ్యంలో ఏమి చేయాలన్న దానిపై కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ద్వారా ఆర్టీసీకి భారీ ఆదాయం సమకూర్చుకునేలా నిర్ణయాలు తీసుకుంటారా? లేక పాత లీజుదారుడికే మళ్లీ కారుచౌకగా కట్టబెట్టేస్తారా అన్నది వేచి చూడాల్సి ఉంది.



(ఆంధ్రజ్యోతి, విజయవాడ): ఆసియాలోనే రెండో అతిపెద్దదైన పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ (పీఎన్‌బీఎస్)ను అనుకుని జాతీయ రహదారి ఎన్‌హెచ్ - 65 వెంబడి ఆర్టీసీకి ఉన్న 2,700 చదరపు అడుగుల ఖరీదైన స్థలాన్ని 2015లో బీవోటీ స్కీమ్‌లో భాగంగా ప్రైవేటు వ్యక్తికి అప్పగించారు. అప్పట్లో గుంటుపల్లి దశరథరామయ్య అనే వ్యక్తి ఈ స్థలాన్ని బీవోటీ కింద దక్కించుకున్నారు. అప్పట్లో నెలకు రూ.6,15,000 నామ మాత్రపు అద్దె చెల్లించే విధానంలో దక్కించుకున్నారు. ఆర్టీసీ బస్టాండ్‌లో ఓ సాధారణ చిన్నపాటి క్యాంటీన్‌కే రూ.7 లక్షల మేర అద్దె ఉంటుంది. అలాంటిది బీవోటీ విధానంలో అప్పటి ఆర్టీసీ అధికారులు అడ్డగోలుగా 2,700 చదరపు అడుగుల స్థలాన్ని కారుచౌకగా కట్టబెట్టారు.

లీజు స్థలంలో ఎన్నో వ్యాపారాలు

బీవోటీ ఒప్పందం ప్రకారం లీజుకు దక్కించుకున్న స్థలంలో లాడ్జింగ్ అండ్ బోర్డింగ్, రెస్టారెంట్, సైకిల్ స్టాండ్, బడ్డీ కొట్లు, ఫ్రూట్ జ్యూస్ స్టాల్స్ తదితరాల వంటివి దశరథరామయ్య ఏర్పాటు చేసుకున్నారు. ఆ స్థలాన్ని కమర్షియల్‌గా వినియోగించుకుని నెలకు రూ.అర కోటికిపైగా ఆదాయం పొందుతున్నారు. ఏడాదికి రూ. 6 కోట్ల మేర పదేళ్లకు చూస్తే రూ.60 కోట్ల పైమాటే ఆదాయం వస్తోంది. తనకు వచ్చే ఆదాయంలో సదరు వ్యక్తి ఆర్టీసీకి నెలకు 7 శాతం లోపే లీజును చెల్లిస్తున్నారు. నెలకు రూ.6.15 లక్షలు.. ఏడాదికి రూ.73.80 లక్షలు, పదేళ్లకు రూ.7.38 కోట్లను మాత్రమే చెల్లిస్తున్నారు. ప్రైవేటు వ్యక్తి ఆర్జిస్తున్న రూ. 60 కోట్ల ఆదాయంలో ఆర్టీసీకి రూ.7.38 కోట్లు మాత్రమే లీజు రూపంలో దక్కుతోంది. అయితే మార్చి 23, 2025వ తేదీతో ప్రైవేటు మిగతా 6లో..

నాటి రవాణాశాఖ మంత్రి సహకారంతోనే..

అప్పటి రవాణా శాఖ మంత్రి సహాయ సహకారాల ద్వారా ప్రైవేటు వ్యక్తి ఈ స్థలాన్ని కారుచౌకగా దక్కించుకున్నారు. రవాణా మంత్రి ఆదేశాలతో ఆర్టీసీ అధికారులు కూడా మారుమాట్లాడకుండా కట్టబెట్టేశారు. మరికొద్ది నెలల్లో దీని గడువు ముగిసిపోతుండటంతో.. ప్రైవేటు వ్యక్తి తిరిగి దక్కించుకునేందుకు పైరవీలు ప్రారంభించడం ఆర్టీసీలో తీవ్ర చర్చనీయాంశంగా మారుతోంది. ఆర్టీసీ అధికారులు టెండర్లు పిలిస్తే రూ. అరకోటి ఆదాయాన్ని సాధించే అవకాశం ఉంటుంది. ఇదిలా ఉంటే ఈ స్థలాన్ని దక్కించుకోవటానికి ఎంతోమంది ఆసక్తి చూపిస్తున్నారు.

ప్రదక్షిణ

మచిలీపట్నం దక్షిణ మండల రెవెన్యూ వెబ్‌ల్యాండ్‌తో ఇబ్బందులు

- మండలాల విభజన జరిగాక తొమ్మిది నెలలుగా పనిచేయని సర్వర్
- భూమి క్రయవిక్రయ సమయాల్లో కనిపించని వివరాలు
- సమస్యను సరిచేయాలని కలెక్టరేట్‌కు లేఖ రాసినా ఫలితం శూన్యం
- అధికారుల చుట్టూ తిరుగుతున్న అన్నదాతలు

మచిలీపట్నం దక్షిణ మండల రెవెన్యూ రికార్డుల విషయంలో సాంకేతికపరమైన సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో రైతులు నెలల తరబడి ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఒకే మండలంగా ఉన్న మచిలీపట్నం మండలాన్ని ఉత్తర, దక్షిణ మండలాలుగా విభజించారు. దక్షిణ మండలానికి సంబంధించి వెబ్‌ల్యాండ్, ఫీల్డ్‌లైన్ సర్వే, పట్టాదారు పాస్ పుస్తకాల జారీ తదితర అంశాల్లో రికార్డులపరంగా భూమి ఉన్నప్పటికీ ఆన్‌లైన్‌లో, వెబ్‌ల్యాండ్‌లో కనిపించట్లేదు. ఈ సమస్యను పరిష్కరించాలని తహసీల్దార్ కార్యాలయ అధికారులు పలుమార్లు కలెక్టరేట్‌కు లేఖ రాసినా పట్టించుకునేవారు కరువయ్యారు.

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : మచిలీపట్నం దక్షిణ మండలంలో ఎస్ఎన్ గొల్లపాలెం, గుండుపాలెం, రుద్రవరం, కోన, పోలాటితిప్ప, చిన్నాపురం, భోగిరెడ్డిపల్లి, పెదయాదర, నెలకుర్రు, పల్లెతుమ్మలపాలెం, కొత్త పల్లెతుమ్మలపాలెం, తుమ్మలచెరువు, ఎన్ గొల్లపాలెం పంచాయతీలున్నాయి. ఈ గ్రామాల్లో వరితో పాటు చేపలు, రొయ్యల చెరువులుగా సాగు చేస్తున్న దాదాపు 20 వేల ఎకరాల భూమి ఉంది. మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20 నుంచి 39 డివిజన్లు కూడా ఈ మండలం పరిధిలోనే ఉన్నాయి. మండలాల విభజన జరిగిన సమయంలో దక్షిణ మండల తహసీల్దార్ డిజిటల్ సైన్‌ను త్వరగా ఇవ్వలేదు. ఈ మండల పరిధిలోని గ్రామాల్లో రైతుల భూమికి సంబంధించి క్రయవిక్రయాల కోసం, భూమి విస్తీర్ణం నిర్ణయించేందుకు రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లగా, తహసీల్దార్ డిజిటల్ సంతకం ఆన్‌లైన్‌లో పెండింగ్ ఉన్నట్టు కనిపిస్తోందని రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులు చెబుతున్నారు. దీంతో రైతులు మళ్లీ తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి వీఆర్వోలు, డిప్యూటీ తహసీల్దార్, తహసీల్దార్లతో రికార్డులన్నీ సక్రమంగా ఉన్నాయని చెబుతూ సంతకాలు చేయిస్తున్నారు. ఆ తర్వాత ఆన్‌లైన్‌లో నమోదు చేయించిన అనంతరం రిజిస్ట్రార్ కార్యాలయంలో సంబంధిత రికార్డులను చూపితేనే పనవుతోంది. తమ భూమి వివరాలు రిజిస్ట్రార్ కార్యాలయ రికార్డుల్లో కనిపించాలంటే రైతులు రోజుల తరబడి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. రైతులు.. భూమి కొలతలకు సంబంధించి దరఖాస్తు చేసుకుంటే సర్వేయర్లు.. భూమిని కొలిచి ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేస్తున్నారు. అయితే, ఈ వివరాలు ఆన్‌లైన్‌లో కనిపించకపోవడంతో సర్వే చేసిన సమయంలో పూర్తిస్థాయిలో ధ్రువీకరించలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఇందుకు సంబంధించిన లోపం ఎక్కడ ఉందో సరిచేయాలని కొన్ని నెలలుగా దక్షిణ మండల తహసీల్దార్ కార్యాలయ అధికారులు కలెక్టరేట్‌కు పలుమార్లు లేఖలు రాసినా పరిస్థితిని చక్కదిద్దలేదు.

పట్టాదారు పాస్ పుస్తకాల జారీలోనూ ఇబ్బందులే..

మచిలీపట్నం దక్షిణ మండల పరిధిలోని ఆయా గ్రామాల రైతులు పట్టాదారు పాస్ పుస్తకం కోసం మిగతా 6లో..

కృష్ణా నుంచి హస్తినకు..

కొసరాజు లీలా కృష్ణకు 'పద్మ'పై జిల్లా ప్రజల హర్షం



6లో

ఈడుపుగల్లు సర్పంచ్‌కు ఢిల్లీలో సన్మానం



మచిలీపట్నం పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ బాలాజీ, ఎస్పీ గంగాధరరావు నుంచి అవార్డు అందుకుంటున్న ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈఈ అనూష, మచిలీపట్నం మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, కె.ఎస్. ఆనందబాబు, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ ఆనందబాబు, డీపీవో అరుణ, డివిజనల్ పీఆర్‌వో శ్రీనివాసరావు, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, డీఎస్‌వో పార్వతి, డ్వామా పీడీ శివప్రసాద్ యాదవ్, డీఈవో రామారావు, సాంఘిక సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ జె.బాబూరావు



జిల్లా హెడ్ హౌసింగ్ ఎస్. వెంకట్రావు, మార్కెటింగ్ ఏడీ నిత్యానందం, సమగ్ర శిక్ష ఏపీవో ఫణిధూర్జటి, సోషల్ వెల్ఫేర్ ఈడీ షాహిద్‌బాబు, వయోజన విద్యాశాఖ ఏడీ అజీజ్, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఎలక్ట్రికల్ ఎస్ఈ ఎం. సత్యానందం, జిల్లా ఇంటర్ అధికారి సాల్మన్‌రాజు, కలెక్టరేట్ ఏవో వీరాంజనేయులు, మచిలీపట్నం తహసీల్దార్ మధుసూదనరావు, ఉయ్యూరు నగర కమిషనర్ పి.వెంకటేశ్వరరావు, పంచాయతీ రాజ్ ఎస్ఈ పి.వి.రమణరావు, జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి జి.విజయలక్ష్మి, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి అబ్దుల్ రబ్బానీ



జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి సిహెచ్.గోపాలకృష్ణ, ఆర్‌అండ్‌బీ ఈఈ ఎస్ లోకేశ్వరరావు, మచిలీపట్నం 45వ డివిజన్ శానిటరీ మేస్త్రి బి.వి.రామశేఖర్, డిప్యూటీ తహసీల్దార్ పి.సత్యనారాయణ, బీసీ వెల్ఫేర్ కార్యాలయ ఉద్యోగి నాగమణి, టిడ్కో ఏఈ టి.సత్యతేజ శ్రీనివాస్, ఉంగుటూరు ఎంపీడీవో ఈ సత్యకుమార్, డీఆర్వో కె.చంద్రశేఖర్, బందరు ఆర్డీవో స్వాతి, డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, గుడివాడ ఆర్డీవో జి.బాలసుబ్రహ్మణ్యం, ఉయ్యూరు ఆర్డీవో బి.సంపత్ హోలా ఝాన్సీ, పోలీసు ఆర్ఐవై. రవికుమార్, ఎస్‌బీ సీఐ శ్రీనివాసరావు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఉద్యోగి కె.అంజనీకుమార్

జిల్లా అధికారులకు మెరటోరియస్ అవార్డులు

- రికార్డు స్థాయిలో 517 మందికి మెరటోరియస్ అవార్డుల ప్రదానం
- కృష్ణా, బుడమేరు వరదల్లో సహాయకచర్యల్లో పాల్గొన్నవారికి ప్రశంసా పత్రాలు

ఆంధ్రజ్యోతి, విజయవాడ: భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉత్తమ పనితీరు కనబరిచిన ఉన్నతాధికారులు, అధికారులు, ఉద్యోగులకు మెరటోరియస్ అవార్డులను జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ప్రదానం చేశారు. ఆదివారం ఏఆర్ గ్రౌండ్స్‌లో జరిగిన గణతంత్ర వేడుకల సందర్భంగా ఎన్టీఆర్ జిల్లావ్యాప్తంగా మొత్తం 517 మందికి మెరటోరియస్ అవార్డులను ప్రదానం చేశారు. ఆగస్టులో వచ్చిన కృష్ణా, బుడమేరు వరదల సమయంలో ప్రజలకు సేవలందించిన ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, లైసెన్స్ కంపెనీలకు కూడా ఈసారి ప్రశంసా పత్రాలను అందించారు. జిల్లావ్యాప్తంగా ప్రధానమైన శాఖలకు సంబంధించి చూస్తే టిడ్కో ఈఈ బీ చిన్నోడు, అడిషనల్ కమిషనర్ (వీఎంసీ) డీ చంద్రశేఖర్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఏ పాపారావు, ఎన్టీఆర్ జిల్లా ఆర్టీసీ ఆర్ఎం ఎంవై దానం, సమాచార శాఖ నుంచి వేమూరి ప్రసాద్, ప్రజాసంబంధాల శాఖ నుంచి భవానీ, జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) పీ లావణ్య, ఆర్అండ్‌బీ ఎస్ఈ టీ సత్యనారాయణ, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ (సీపీవో) వై శ్రీలత, జిల్లా విద్యాశాఖాధికారి యువీ సుబ్బారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎస్ విద్యాసాగర్, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి ఎస్ శ్రీనివాసరెడ్డి, జిల్లా వైద్యశాఖ అధికారిణి ఎం సుహాసిని, జిల్లా మార్క్‌ఫెడ్ డీఎం కే నాగమల్లిక, తిరువూరు ఆర్‌డీవో కే మాధవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి కే మంగమ్మ, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా గ్రామ వార్డు సచివాలయ శాఖ జిల్లా అధికారిణి జీ జ్యోతి, జిల్లా అధికారి వెలగా జోషి, కార్మికశాఖ కమిషనర్ సీహెచ్ ఆశారాణి, జిల్లా కో-ఆపరేటివ్ అధికారిణి సీహెచ్ శైలజ, ప్రాజెక్టు డైరెక్టర్ పీఎం సుభాని, ఎన్టీఆర్ హెల్త్ ట్రస్ట్ డీసీ జే సుమన్, జాయింట్ కలెక్టరేట్ సీసీ నాగభూషణం, కలెక్టరేట్ సీసీ కే సతీష్, సాయి చందు తదితరులకు మెరటోరియస్ అవార్డులను ప్రదానం చేశారు.

పోలీసు శాఖలో 76 మందికి..

విజయవాడ: పోలీసు శాఖలో పనిచేస్తున్న 76 మందికి గణతంత్ర వేడుకల్లో ఉత్తమ సేవల విభాగంలో ప్రశంసాపత్రాలు అందజేశారు. విజయవాడ ఎంజీ రోడ్డులోని ఏఆర్ గ్రౌండ్స్‌లో ఆదివారం నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ లక్ష్మీషా ఈ పత్రాలను అందజేశారు. ఏడీసీపీలు జి.రామకృష్ణ (శాంతిభద్రతలు), ఏవీ ప్రసన్నకుమార్ (ట్రాఫిక్), ఎం.రాజారావు (క్రైమ్స్), ఉత్తర మండలం ఏసీపీ డాక్టర్ కె.స్రవంతిరాయ్, ఇన్‌స్పెక్టర్లు కె.ఉమామహేశ్వరరావు (భవానీపురం), సుదా సురేష్ వీరవెంకట నాగరాజు (కృష్ణలంక), వై.రవికుమార్ (5వ ట్రాఫిక్), జేఆర్‌కే హనీష్‌బాబు (కమాండ్ కంట్రోల్ సెంటర్), బి.గుణరాము (సైబర్ క్రైమ్స్)తోపాటు పలువురు ఎస్ఐలు, సిబ్బంది ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

డివిజనల్ రైల్వే ఆదాయం రూ.3,155 కోట్లు

- డీఆర్ఎం నరేంద్ర పాటిల్

రైల్వేస్టేషన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): విజయవాడ రైల్వే డివిజన్ 2024-2025 ఆర్థిక సంవత్సరంలో రూ.3155 కోట్లు ఆదాయం ఆర్జించిందని విజయవాడ డివిజన్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఏ పాటిల్ చెప్పారు. రైల్వే మినీ స్టేడియంలో ఆదివారం జరిగిన గణతంత్ర వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఆయన ఆర్‌పీఎఫ్, జాక్ అండ్ జిల్ స్కూల్, స్కౌట్స్ గైడ్స్ ప్రదర్శించిన కవాతును సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ అధికారి తోకల వాలేశ్వర్‌తో కలిసి పరిశీలించి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఆర్‌పీఎఫ్ బృందం వివిధ విన్యాసాలను ప్రదర్శించింది. జాక్ అండ్ జిల్ ఇంగ్లీషు మీడియం పిల్లలు, ఎస్‌కేసీవీ చైల్డ్ ట్రస్ట్ పిల్లల సాంస్కృతిక ప్రదర్శనలు, ఫ్యాన్సీ దుస్తుల పోటీలు అలరించాయి. డీఆర్ఎం తన సందేశంలో గత ఆర్థిక సంవత్సరంలో డివిజన్‌కు రూ.3155 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. రికార్డు స్థాయిలో 49.435 బిలియన్ల మంది ప్రయాణికులను గమ్యానికి చేర్చినట్టు తెలిపారు. ప్రయాణికుల టికెట్ల ద్వారా రూ.1035.21 కోట్లు సాధించామన్నారు. 20 స్టేషన్లలో ప్రయాణికులకు ప్రపంచస్థాయి సౌకర్యాల కోసం రూ.518.23 కోట్లు మంజూరు కాగా ఇప్పటికే రూ.500 కోట్లు వ్యయం చేసి పనులు పూర్తి చేసినట్టు తెలిపారు. విజయవాడ రైల్వేస్టేషన్ ఆదాయం రూ.500కోట్ల మార్కును దాటిందన్నారు. ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్‌కు విజయవాడ- విశాఖపట్నం విభాగంలో 128.63 కిలో మీటర్లలో పనులు పూర్తయ్యాయన్నారు. అనంతరం దక్షిణ మధ్య రైల్వే మహిళా విభాగం అధ్యక్షురాలు వర్షా పాటిల్ ఈ-వరల్డ్ క్యాంపస్‌లో కొత్త వినోద కేంద్రాన్ని ప్రారంభించారు. రైల్వే ఆసుపత్రి లో రోగులకు పరిశుభ్రత కిట్లను అందజేశారు. ఆసుపత్రిలోనూ సూపరింటెండెంట్ సోని బాల జాతీయ పతాకాన్ని ఎగురవేసి సందేశాన్నిచ్చారు. అదనపు డీఆర్ఎంలు పీఈ ఎడ్విన్, కొండా శ్రీనివాసరావు, ఇంకా బ్రాంచి అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,



విన్యాసాలను ప్రదర్శిస్తున్న రైల్వే పోలీసులు, జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న డీఆర్ఎం

వికసిత్ భారత్-2047 లక్ష్యానికి సహకరించాలి: నెట్టెం

విద్యాధరపురం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రధాని మోదీ, కూటమి ప్రభుత్వానికి సహకరించాలని, మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశించిన మంచి సమాజ నిర్మాణ లక్ష్యాలను చేరేందుకు ఇంకా ఎంతో దూరం ఉందని టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ అన్నారు. విజయవాడ ఆటోనగర్‌లోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన గణతంత్ర వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఒక జాతిగా అందరూ ఒక్కటిగా పురోగమిస్తేనే గణతంత్రానికి సార్థకత ఏర్పడుతుందన్నారు. ఈ అంశాల్లో చాలా ప్రభుత్వాలు వస్తున్నాయి కానీ లక్ష్య సాధనకు చాలాదూరం ప్రయాణించాలన్నారు. గణతంత్ర వచ్చి శతాబ్దంలో మూడో వంతు పూర్తయిందని, గొప్పదేశంగా ముందుకు వెళ్లడానికి అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. అందరం కలిసికట్టుగా నడవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాని మోదీ అధ్యక్షతన ఏపీలోని కూటమి ప్రభుత్వం 2047 వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకునేందుకు చేసే ప్రయత్నంలో మన సహకారం ఇవ్వాలన్నారు. ఐదేళ్ల విధ్వంసం నుంచి చంద్రబాబు నాయకత్వంలో ఏపీ కోలుకుంటోందన్నారు. గన్నే ప్రసాద్, కార్పొరేటర్లు చెన్నుపాటి ఉషారాణి, జాస్తి సాంబశివరావు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ జిల్లా టీడీపీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న నెట్టెం రఘురామ్

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన



విజయవాడ వీధుల్లో మత్స్యశాఖ, సీఆర్‌డీఏ శకటాల ప్రదర్శన

విజయవాడ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, పాలనాపరంగా అనుసరిస్తున్న విధానాలకు సంబంధించి మొత్తం 18 శకటాలను ప్రభుత్వం రూపొందించింది. వాటిని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ప్రదర్శించారు. వాటిలో నైపుణ్యం - మానవ వనరుల అభివృద్ధి శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖలకు చెందిన శకటాలు ప్రథమ బహుమతిని సాధించాయి. ఉద్యానవన శాఖ శకటానికి ద్వితీయ బహుమతి దక్కింది. పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి శాఖ, పురపాలక-పట్టణాభివృద్ధి, సీఆర్డీఏ శాఖల శకటానికి గ్లోబర్-బెస్ట్ లాజిస్టిక్స్ విభాగం కింద మూడో బహుమతి వచ్చింది. పేదరికం లేని సమాజం అనే అంశంతో గ్రామీణ పేదరిక నిర్మూలక సంస్థ శకటాన్ని రూపొందించింది. 2029 నాటికి రాష్ట్రంలో ఇళ్లు లేని నిరుపేదలకు పక్కాల గృహాలు, ఇంటి స్థలాలు అంశంతో గృహ నిర్మాణ శాఖ శకటం తయారైంది. న్యూ ఎంటర్‌ప్రెన్యూర్ - న్యూ ఎరా కాన్సెప్ట్‌తో పరిశమల శాఖ శకటాన్ని తయారు చేసింది. పర్యాటక వారసత్వం, సంస్కృతి గురించి పర్యాటక శాఖ శకటం వివరించింది. విద్యా వికసిత ఆంధ్రప్రదేశ్‌ను సమగ్ర శిక్ష, పాఠశాల విద్య శకటం చూపించింది. నిరుద్యోగ యువతకు నైపుణ్యాన్ని ఇచ్చి తయారు చేసే స్కిల్లింగ్ ఆంధ్ర కార్యాచరణను నైపుణ్యాభివృద్ధి సంస్థ శకటం ప్రదర్శించింది. క్యాన్సర్‌పై విజయాన్ని స్క్రీనింగ్ ద్వారా మాత్రమే సాధించగలమని వైద్య ఆరోగ్య శాఖ శకటం సందేశాన్నిచ్చింది. అమ్మాయిల అభ్యున్నతికి కిశోర వికాసం - బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌కు శ్రీకారం చుట్టాలని మహిళా-శిశు సంక్షేమ శాఖ శకటం పిలుపునిచ్చింది. తెలుగు తల్లికి జలహారతి అంశంతో జలవనరుల శాఖ శకటాన్ని రూపొందించింది. నగరాలు, పట్టణాలను కమ్మేస్తున్న కాలుష్యం నుంచి రక్షించుకోవడానికి నగరవనం, ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అటవీ శాఖ శకటం ప్రజలకు సందేశాన్నిచ్చింది. ప్రకృతి వ్యవసాయాన్ని పరుగులు తీయించాలని వ్యవసాయ శాఖ శకటం వివరించింది. ఆక్వాసాగులో అధిక ఉత్పత్తులు సాధించే విధానాలను మత్స్యశాఖ శకటం చూపించింది. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం, దాని రూపురేఖలను సీఆర్డీఏ శకటం ఆవిష్కరించింది. అభివృద్ధితో పల్లెల్లో పండగను పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శకటం చూపించింది. పర్యావరణ సహిత విద్యుత్ ఉత్పత్తిని, దాని వల్ల కలిగే ప్రయోజనాలను విద్యుత్ శాఖ శకటం చెప్పింది. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సాధించే ఫలితాలను ఉద్యానవన శాఖ చూపించింది. పర్యావరణ రక్షిత స్వచ్ఛాంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ శకటం చూపించింది. ప్రభుత్వ పాలనలో సాంకేతికంగా అవలంబిస్తున్న విప్లవాత్మక మార్పులను రియల్ టైం గవర్నెన్స్ శకటం వివరించింది. గణతంత్ర వేడుకల అనంతరం ఈ శకటాలు ఎంజీ రోడ్డు, బెంజ్‌సర్కిల్, రామవరప్పాడురింగ్, గుణదల, ఏలూరు రోడ్డు, పోలీసు కంట్రోల్ రూం ప్రాంతాల్లో ప్రదర్శన నిర్వహించాయి.



విజయవాడ వీధుల్లో శకటాల ప్రదర్శన

మచిలీపట్నం మెడికల్ కళాశాల విద్యార్థులపై దాడి

మచిలీపట్నం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మచిలీపట్నం మెడికల్ కళాశాల విద్యార్థులు, బయటి వ్యక్తులు ఒకరిపైనొకరు దాడిచేసుకున్న సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆదివారం సాయంత్రం మెడికల్ కళాశాల విద్యార్థులు క్రికెట్ ఆడుతుండగా ఒక విద్యార్థి ఫీల్డింగ్ సరిగ్గా చేయకుండా ఫోన్ మాట్లాడుతున్నాడు.

ఈ విషయంపై వాగ్వాదం జరిగింది. ఈ వాగ్వాదం ఫోన్‌లో విన్న విద్యార్థి తరపువారు ఆదివారం రాత్రి కళాశాలకు వచ్చారు. దీంతో విద్యార్థులు, బయటి వారి మధ్య ఘర్షణ జరిగింది. విషయం తెలుసుకున్న మచిలీపట్నం తాలూకా పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌తో మాట్లాడిన తరువాత సోమవారం తదుపరి చర్యలు తీసుకుంటామని మెడికల్ కళాశాల అధికారులు చెప్పడంతో పోలీసులు వెనుదిరిగి వచ్చారు.



కమిషనరేట్లో జరిగిన గణతంత్ర వేడుకల్లో పాల్గొని సెల్యూట్ చేస్తున్న సీపీ ఎస్వీ రాజశేఖర్ బాబు

ప్రతి ఒక్కరూ జాతీయ భావాన్ని అలవర్చుకోవాలి

- నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు

గుణదల, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): సమాజంలోని ప్రతి ఒక్కరూ జాతీయ భావాన్ని అలవర్చుకోవాలని నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు అన్నారు. విజయవాడ నగర పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నందు 76వ గణతంత్ర వేడక ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. పోలీస్ బ్యాండ్ లయబద్ధంగా జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ కమిషనరేట్లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరున 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిబ్బందికి మిఠాయిలు పంచారు. సిబ్బంది అంకితభావంతో పనిచేస్తే మంచి గుర్తింపుతో పాటు సత్ఫలితాలు వస్తాయన్నారు. డీసీపీలు మహేశ్వరరాజు, తిరుమలేశ్వర రెడ్డి, ఉదయరాణి, మనీషా, కృష్ణమూర్తి నాయుడు, ప్రసాద్, ఎఆర్ ఏడీసీపీ కె.శ్రీనివాసరావు, ఏసీపీలు కిరణ్ కుమార్, వెంకటేశ్వరరావు, కృష్ణంరాజు, ప్రసాదరావు పరిపాలన విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గగుడిలో..

వన్‌టౌన్: దుర్గగుడిలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఘాట్‌రోడ్డులోని ఓం టర్నింగ్ వద్ద జాతీయ పతాకాన్ని డిప్యూటీ ఈవో రత్నరాజు ఎగురవేశారు. అనంతరం సెక్యూరిటీ సిబ్బంది గౌరవ వందనాన్ని స్వీకరించారు. స్వాతంత్ర్యసమర యోధులు చిత్ర పటాలకు నివాళులర్పించారు. భక్తులకు ప్రసాదం, స్వీట్లు పంపిణీ చేశారు. దేవస్థానం సిబ్బంది, అర్చకులు పలువురు పాల్గొన్నారు.

సిటీ సివిల్‌కోర్టులో..

విజయవాడ లీగల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): సిటీ సివిల్ కోర్టు, బెజవాడ బార్ అసోసియేషన్‌లో న్యాయమూర్తులు, న్యాయవాదులు ఘనంగా 76వ గణతంత్ర వేడుకలను నిర్వహించారు. మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు వద్ద ఎంఎస్‌జే సత్యానందం, బార్ అసోసియేషన్ వద్ద బార్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.చంద్రమౌళి, అరిగెల శివరాంప్రసాద్ (రాజా), ఇతర కార్యవర్గ సభ్యులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కలతోటి క్రాంతికుమార్, గండూరి రామశర్మ, పద్మజ పాల్గొన్నారు.



సిటీ సివిల్ కోర్టులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కె.చంద్రమౌళి, అరిగెల శివరాంప్రసాద్ (రాజా), పక్కన మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి సత్యానందం

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	140, 149, 160
చికెన్ విత్ స్కిన్	270
చికెన్ స్కిన్‌లెస్	280

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 480

మద్యం అమ్ముతున్న ఇద్దరి అరెస్టు

ఉయ్యూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : ఉయ్యూరులో ఆదివారం అక్రమంగా మద్యం అమ్ముతున్న ఇద్దరి నుంచి 45 మద్యం సీసాలు, రూ. 1,360 నగదు స్వాధీన పరుచుకున్నట్లు పట్టణ ఎస్సై విశ్వనాథ్ తెలిపారు. వీరమ్మ ఆలయం సమీపాన ఉయ్యూరు కుమారి నుంచి 34 సీసాలు, రూ. 1,360 నగదు, సాయిమహల్ సెంటర్‌లో నెరుసు సీతయ్య నుంచి 11 సీసాలు స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



మహనీయుల త్యాగఫలం

● ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం
● అంబేడ్కర్, గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన నేతలు, అధికారులు

పెనమలూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మహనీయుల త్యాగాలతో సిద్ధించిన స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల ఫలాలను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యతను ప్రస్తుత తరానికి చెందిన ఉపాధ్యాయులు, విద్యావేత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం పోరంకి కూడలి, విజ్ఞాన భారతి పాఠశాలల వద్ద జరిగిన గణతంత్ర వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తన సందేశాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శేషాద్రి, టీడీపీ సీనియర్ నాయకులు అనుమోలు ప్రభాకరరావు, టీడీపీ పెనమలూరు అధ్యక్షుడు కోయ ఆనంద్ ప్రసాద్, చెన్నుపాటి శ్రీనివాస్, జనసేన మునిసిపాలిటీ అధ్యక్షుడు తాతపూడి గణేష్, బీసీసెల్ నాయకులు సంగెపు రంగారావు, బొంగరాల అబ్రహాం, మల్లంపాటి విజయలక్ష్మి, కనకదుర్గ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కంకిపాడు : గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీసు స్టేషన్‌లో జాతీయ జెండాను సీఐ మురళీకృష్ణ ఆవిష్కరించారు. అనంతరం చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సందీప్, తాతాచార్యులు పాల్గొన్నారు. అదే విధంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సీహెచ్‌సీ చైర్మన్ బోయిన రోహిణి కుమారి, స్థానిక జనసేన పార్టీ నాయకులు నాగరాజు, సుంకర శివ, కుంటా


పోరంకిలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే బోడె ప్రసాద్

గంగాధర్, ముప్పా చంద్రశేఖర్, జక్కా రఘు పాల్గొన్నారు.

ఉయ్యూరు : ఉయ్యూరులో గణతంత్ర దినోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వద్ద న్యాయాధికారి కె. శ్రీహరి జాతీయ పతాకం ఎగురవేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గోపిచంద్, జి శ్రీకృష్ణకుమార్, ఉపాధ్యక్షుడు అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో హెలా షారోన్, రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై సురేశ్‌బాబు జాతీయ పతాకం ఎగువేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నేరెళ్ల తేజ ఆధ్వర్యంలో శిరీష రిహేబిలిటేషన్ సెంటర్‌వద్ద, ఉయ్యూరు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీపీఎం కార్యాలయం వద్ద, ఏజీ అండ్ ఎస్‌జీఎస్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్తార్ కార్యదర్శి పూర్ణ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో గణ తంత్రదినోత్సవం నిర్వహించారు. ఉయ్యూరు నగర పంచాయతీ కార్యాలయ వద్ద కమిషనర్ వెంకటేశ్వరరావు, చైర్మన్ సత్యనారాయణ పతాకం ఎగువేశారు.

గన్నవరం : మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, ఎంపీడీవో స్వర్ణలత పాల్గొన్నారు. రెవిన్యూ కార్యాలయంలో


ఉయ్యూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో..


చిన్నారులకు స్వీట్లు పంచిపెడుతున్న కంకిపాడు సీఐ

తహసీల్దారు కేవీ శివయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. బాలుర జడ్పీహైస్కూల్‌లో హెచ్‌ఎం గొట్టం రవిబాబు, వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేవీఆర్ కిషోర్, గ్రేడ్-1 గ్రంథాలయంలో నర్రా సీతారామారావు, పురుషోత్తపట్నం గ్రంథాలయంలో కృపానందం, సబ్ ట్రెజరరీ కార్యాలయంలో రవి, హరీష్, ఆయా గ్రామాల పంచాయితీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు, కార్యదర్శులు జాతీయ జెండాను ఎగుర ఎగురవేసి గణతంత్ర దినోత్సవ విశిష్టతను వివరించారు


రామవరప్పాడు పంచాయతీ కార్యాలయం వద్ద..

ప్రసాదంపాడు : ప్రతి ఒక్కరూ మన రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా నడుచుకోవాలని అప్పుడే రాజ్యాంగ నిర్మాతల కలలు సాకారమవుతాయని పంచాయితీ ఈవో గంటా రామ్మోహన్ అన్నారు. ఆదివారం రామవరప్పాడు పంచాయితీ కార్యాలయం వద్ద 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పంచాయితీ సిబ్బంది, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్ : రాజ్యాంగం ద్వారా సక్రమించిన హక్కులను కాపాడుకుంటూ దానిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరికి ఉండాలని బాపులపాడు ఎంపీపీ


గన్నవరం తహసీల్దార్ కార్యాలయంలో ..

వై.నగేష్ అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎంపీపీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎంపీపీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కె.జోగేశ్వరరావు ఆవిష్కరించారు. జడ్పీటీసీ సభ్యురాలు కె. గంగాభవాని,పలువురు ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ బి.మురళీ కృష్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. డీటీ అంకాలు, ఆర్ఐ సుబ్రహ్మణ్యం రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : వెలకట్టలేని త్యాగాలతో సాధించుకున్న స్వేచ్ఛ, స్వాతంత్రానికి ప్రతీకగా భారతదేశ సార్వభౌమత్వాన్ని సగౌరవంగా నిలుపుతూ 76ఏళ్ల గణతంత్ర దినోత్సవ ప్రస్థానం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యానికి ఆదర్శమని పిల్లా అనిత, నందూరి శర్మ, యజ్జవరపు వెంకట రంగారావు, కాటూరి విజయభాస్కర్ వేర్వేరు కార్యక్రమాల్లో తెలిపారు. గ్రామాల్లో వాడవాడలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా రెపరెపలాడింది. వీరవల్లి సచివాలయ ఆవరణలో సర్పంచ్ పిల్లా అనిత జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఉపసర్పంచ్ అజయ్‌కుమార్, కార్యదర్శి సురేష్, గుండపనేని ఉమావరప్రసాద్, తదితరులు గౌరవవందనం చేశారు. వీరవల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శ్రీనివాస్ సిబ్బందితో కలిసి జాతీయజెండాకు గౌరవ వందనం చేశారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో మోహన్‌స్పింటెక్స్ ఆధ్వర్యంలో భారీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. లయన్స్‌క్లబ్ ఆవరణలో జిల్లా కార్యవర్గ సభ్యులు నందిగం స్వామి, గూడపాటి రత్నశేఖర్ నందూరి శర్మలు జెండా అవిష్కరించి అక్కినేని రాఘవేంద్ర రావు, వేంకటేశ్వరరావు, మత్తి రాంబాబు, లింగంనేని రామకృష్ణ తదితరులతో కలిసి గౌరవ వందనం చేశారు.


బాపులపాడు మండల కార్యాలయం వద్ద..

రైతులు, సిబ్బంది కృషితోనే లాభాలు : చలసాని

హనుమాన్‌జంక్షన్ / రూరల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : పాడి రైతులు, అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న సిబ్బంది సమిష్టి కృషితో కృష్ణామిల్క్ యూనియన్ లాభాల బాటలో నడుస్తోందని విజయ డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. ఆదివారం స్థానిక పాల శీతలకేంద్రంలో క్లస్టర్ పరిధిలో సిబ్బందికి యూనిఫారం అందించారు. ఈ కార్యక్రమంలో జంక్షన్ క్లస్టర్ మేనేజర్ మాగంటి హరిబాబు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు. ● వీరవల్లి ప్రాజెక్ట్ కామధేను(విజయ) పాలఫ్యాక్టరీ ఆవరణలో ఆదివారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించిన గౌరవవందనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ మేనేజర్ సరిత, సిబ్బంది పాల్గొన్నారు.


జంక్షన్ పాలశీతల కేంద్రంలో సిబ్బందికి యూనిఫాం పంపిణీ చేస్తున్న విజయ డెయిరీ చైర్మన్ చలసాని

సంక్షేమ పథకాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట : వీరంకి

హనుమాన్‌జంక్షన్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయ కత్వంలో కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీ గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. ఆదివారం స్థానిక ఏలూరు రోడ్డులోని ఆశాజ్యోతి మానసిక దివ్యాంగుల ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించారు. అనాథ పిల్లల్ని కన్నబిడ్డల్లా చూసుకోవడం అభినందనీయమని నిర్వాహకులు మాధవీలత, మరీదు వెంకట స్వామిలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మట్టా శ్రీనివాసరావు, వీరంకి మురళీకృష్ణ, కాసగాని రాజు, బడుగు సత్యనారాయణ, చింతా జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.


ఆశాజ్యోతి మానసిక దివ్యాంగుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి

మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

ఉయ్యూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : ఉయ్యూరు వాకర్స్ అసోసియేషన్, జ్యోతి చారిటబుల్ ట్రస్టు, సెంటిని హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించి 250 మందికి గుండె, నరాల సబంధిత వైద్యులు పరీక్షలు చేసి మందులు అందజేశారు. శివాలయం రోడ్డులో నాగళ్ల రాజేశ్వరమ్మ జానకి రామయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో ప్రముఖ గుండె వైద్య నిపుణులు కాగిత కృష్ణచంద్, మెదడు, వెన్నుముక శ స్త్ర వైద్య నిపుణులు కాగిత రాకేశ్, న్యూరో ఫిజిషియన్ పి భావన 250 మందికి వైద్యపరీక్షలు చేసి మందులు, సూచనలు ఆరోగ్య సలహాలు ఇచ్చారు, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కోడె సాంబశివరావు, చంటిబాబు, ఎస్ తిరుమలరావు, నెల్లి రాంబాబు, పొగిరి రాము, మాదాసి రాజు, కోటిరెడ్డి, వెంకటేశ్వరరావు, బాలాప్రసాద్, చారిటబుల్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.


వైద్యపరీక్షలు చేస్తున్న గుండె, నరాల డాక్టర్లు కాగిత కృష్ణచంద్, రాకేశ్, భావన

ఆటో ఢీకొని ఒకరి మృతి

పెనమలూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : బందరు రోడ్డుపై రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఆటో బలంగా ఢీకొనడంతో ఆవ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటనపై పెనమలూరు పోలీసులు కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ వెంకటరమణ తెలిపిన వివరాల మేరకు.. శుక్రవారం పోరంకి క్యాపిటల్ ఆసుపత్రి ఎదురుగా బందరు రోడ్డుపై రోడ్డు దాటుతున్న పశ్చిమ బెంగాల్‌కు చెందిన అశోక్ లాంబా అనే వ్యక్తిని విజయవాడ నుంచి బందరు వైపు వెళుతున్న ఆటో వేగంగా ఢీకొట్టింది. దీంతో ఆవ్యక్తి తీవ్రగాయాల పాలయ్యాడు. అతనిని చూసిన స్థానికులు చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కుక్క అడ్డు వచ్చి..

తాడిగడప వందడుగుల రోడ్డులో మోటారు సైకిల్‌కు కుక్క అడ్డు వచ్చి కింద పడ్డ వాహనాదారునికి తీవ్ర గాయాలై మృతి చెందిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు...గన్నవరానికి చెందిన మల్లాది శాంతికిరణ్ వందడుగుల రోడ్డులోని ఆటోనగర్‌లో పనిచేస్తూ ఉంటాడు. శనివారం తన మోటారు సైకిల్‌పై పని నిమిత్తం వందడుగుల రోడ్డులో వస్తుండగా కుక్క అడ్డం వచ్చింది. దీంతో తడబడ్డ శాంతికిరణ్ అదుపుతప్పి కింద పడగా తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అతడిని దగ్గర్లోని కామినేని ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. పెనమలూరు పోలీసులు కేసు నమోదు చేశారు.

మునిగిపోయే నావ వైసీపీ : ఎమ్మెల్యే బోడె

కంకిపాడు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో వైసీపీ మునిగిపోయే నావ లాంటిదని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. మండలంలోని దావులూరు గ్రామానికి చెందిన అగ్రికల్చర్ మాజీ చైర్మన్, వైసీపీ నాయకుడు చాట్ల విజయబాబుతో పాటు మరో 20 మంది వైసీపీ నాయకులు బోడె ప్రసాద్ సమక్షంలో ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు సుదిమళ్ల రవీంద్ర, జల్లె కోటేశ్వరరావు పాల్గొన్నారు.


వైసీపీ నాయకుడు చాట్ల విజయబాబుకు టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

వేడుకగా అయ్యప్ప అన్నసమారాధన

పెనమలూరు : గత 45సంవత్సరాలుగా పెనమలూరులో జరుగుతున్న అయ్యప్పస్వామి అన్న సమారాధన కార్యక్రమం ఆదివారం వేడుకగా నిర్వహించారు. అన్నసమారాధన కార్యక్రమానికి పాతికవేల మందికి పైగా భక్తులు హాజరై అయ్యప్పస్వామి అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులకు తానే స్వయంగా వడ్డించి స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అన్న ప్రసాద కార్యక్రమానికి పెనమలూరు ఎన్నారైలు షుమారు రెండు లక్షలు విరాళమివ్వగా, గ్రామానికి చెందిన అయ్యప్ప అన్నసంతర్పణ కమిటీ సభ్యులు మరికొన్ని విరాళాలతో కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు. పెనమలూరు సీఐ నేతృత్వంలోని పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

క్రీడా దుస్తులు పంపిణీ

ఉంగుటూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులను ప్రోత్సహించేందుకు దాతలు, పూర్వవిద్యార్థులు ముందుకు రావటం అభినందనీయమని ఇందుపల్లి జడ్పీహైస్కూల్ హెచ్‌ఎం తిమ్మరాజు సీతారామ్ అన్నారు. స్థానిక పాఠశాల పూర్వవిద్యార్థి వెనిగళ్ల కృష్ణమూర్తి, తన కుమారుడు వెంకటప్రసాద్. కుమార్తె శ్రీలక్ష్మి సౌజన్యంతో 25మంది క్రీడాకారులకు సుమారు 10వేలరూపాయలు విలువగల క్రీడాదుస్తులు(బ్లూటీషర్టులు)అందజేశారు.

చదువులోనూ రాణించాలి

గన్నవరం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు చదువులో రాణిస్తే ప్రోత్సహకాలు వెతుక్కుంటూ వస్తాయని కళాశాల కరస్పాండెంట్ రత్న ప్రసాద్ అన్నారు. స్థానిక వీకేఆర్ కళాశాలలో మెరిట్ విద్యార్థులకు ఆదివారం నగదు బహుమతులు రూ.45వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు వీకేఆర్ కళాశాల వరం లాంటిదని చెప్పారు. కార్పొరేట్ తరహా విద్యా బోధన అందిస్తూ విద్యార్థుల భవిష్యత్‌కు పునాదులు వేస్తున్నట్లు తెలిపారు.

కృష్ణా నుంచి హస్తినకు..

- దేశ ఆర్థిక పురోభివృద్ధికి తన పరిశోధనలతో దోహదం
- కొసరాజు లీలా కృష్ణకు 'పద్మ'తో జిల్లా ప్రజల హర్షం
- ఉంగుటూరుకు చెందిన ఆర్థిక రంగ నిపుణుడు


కొసరాజు లీలాకృష్ణ (ఫైల్)

ఉంగుటూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : హస్తినలో పూర్తి ప్రస్థానాన్ని సాగించినా.. జన్మస్థలానికి వన్నె తెచ్చారు.. ఆర్థిక రంగ నిపుణుడిగా దేశానికి ఎనలేని సేవ చేశారు.. పుట్టింది కృష్ణాజిల్లాలో అయినా తన ప్రస్థానమంతా ఢిల్లీతోనే ముడిపడి ఉంది. కృష్ణా గడ్డపై పుట్టి గుంటూరు గడ్డపై ప్రాథమికవిద్య పూర్తి చేసుకుని దేశ రాజధాని ఢిల్లీలో ఆర్థిక నిపుణుడిగా ఎదిగారు కొసరాజు లీలాకృష్ణ (కేఎల్ కృష్ణ). భారతదేశ అత్యున్నత పురస్కారం 'పద్మ' అవార్డుతో జిల్లా ఖ్యాతిని దేశం నలుమూలల చాటి చెప్పారు. కృష్ణాలో జన్మించినా ఆయన ఆనవాళ్లు దాదాపుగా చెరిగిపోయాయి. నివాసం ఉన్న ఇల్లు కూడా లేదు. అయినవారు, బంధువులు దాదాపుగా లేరు. ఢిల్లీలో ఆర్థికవేత్తగా ఉన్నా.. ఆయన గురించి జిల్లా ప్రజలకు చాలా తక్కువగానే తెలిసి ఉండటం బాధాకరం. పద్మ అవార్డుతో దేశవ్యాప్తంగా కేఎల్ కృష్ణ పేరు మార్మోగటంతో.. ఎవరీ కృష్ణాజిల్లా బిడ్డ అని గూగుల్‌లోనూ, తెలిసిన వారిని అడుగుతున్నారు. ప్రముఖ ఆర్థికరంగ నిపుణులు, విద్యావేత్త, రచయిత ప్రొఫెసర్ కొసరాజు లీలా కృష్ణ(కేఎల్ కృష్ణ)ను పద్మశ్రీ అవార్డు వరించటం పట్ల కృష్ణా జిల్లా ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. 90ఏళ్ల వయసులో ఆయనకు అరుదైన గౌరవం దక్కటం గర్వకారణమని, స్థానిక టీడీపీ సీనియర్ నేతలు ఈడ్పుగంటి కృష్ణమూర్తి, మాజీ ఎమ్మెల్యే దాసరి వెంకట బాలవర్ధనరావుతో పాటు పలువురు ప్రముఖులు, సీనియర్ సిటిజన్లు అభినందనలు తెలియజేశారు.

1934లో ఉంగుటూరులో జన్మించిన కేఎల్ కృష్ణ ప్రాథమిక విద్య ఇక్కడే పూర్తిచేశారు. చిన్నతనంలోనే తండ్రి లక్ష్మయ్య చనిపోవటంతో గుడివాడ రాజేంద్రనగర్ 6వలైన్‌లో నివాసముంటున్న అక్కాబావలు సూరపనేని మనోరమాదేవి, సుబ్బయ్యల వద్దకు చేరారు. అక్కడ ఎస్ఎస్‌సీ చదివిన ఆయన మచిలీపట్నంలో ఇంటర్, కేరళరాష్ట్రం, తిరువనంతపురం యూనివర్శిటీనుంచి స్టాటిస్టిక్స్‌లో డిగ్రీ పూర్తిచేశారు. ఆ తర్వాత కోల్‌కతాలో స్టాటిస్టిక్స్‌లో పీజీ పట్టా అందుకున్నారు. 1958లో ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగజీవితాన్ని ప్రారంభించారు. వివాహమైన తర్వాత భార్య ఇందిరతో ఢిల్లీలో స్థిరపడ్డారు. అప్పట్లో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ ఈయన సహచరుడిగా వుండేవారు. 1963లో ఆర్థికశాస్త్రంలో కేంబ్రిడ్జి యూనివర్సిటీ నుంచి మన్మోహన్‌సింగ్, చికాగో యూనివర్శిటీనుంచి కృష్ణ పీహెచ్‌డీ పొందారు. ప్రొఫెసర్‌గా, విభాగాధిపతిగా, డీన్‌గా, డైరెక్టర్‌గా పలు హోదాల్లో సుదీర్ఘకాలం పనిచేసిన ఈయన పరిశోధకుడిగా, రచయితగా, ఆర్థికరంగ నిపుణులుగా 50ఏళ్లకు పైగా సేవలందించారు. ఈయన గైడ్‌లైన్స్‌లో 36మందికి పైగా పీహెచ్‌డీలు పొందగా, వందలాదిమంది ఎంఫిల్ పూర్తిచేశారు. కృష్ణ, ఇందిర దంపతులకు కవిత, మమత ఇద్దరు కుమార్తెలు వున్నారు. భార్య ఇందిర 20ఏళ్ల క్రితం మరణించగా, కుమార్తెలు మద్రాస్ ఐఐటీలో బీటెక్ చదివి ఉన్నతోద్యోగం చేస్తూ బెంగుళూరులో స్థిరపడ్డారు.

ఈడుపుగల్లు సర్పంచ్‌కు ఢిల్లీలో సన్మానం


ఢిల్లీలో మాట్లాడుతున్న సర్పంచ్ ఇందిర

కంకిపాడు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): కృష్ణాజిల్లా కంకిపాడు మండలం ఈడుపుగల్లు గ్రామ సర్పంచ్ పందిపాటి ఇందిర ఉత్తమ సర్పంచ్ అవార్డును ఢిల్లీలో ఆదివారం జరిగిన గణతంత్ర దిన వేడుకల్లో అందుకున్నారు. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్, కేంద్ర పంచాయతీ రాజ్ సహాయ శాఖ మంత్రి ఎస్.పి.సింగ్ భగేల్ తదితరులు సర్పంచ్ పందిపాటి ఇందిరను ఘనంగా సన్మానించి అవార్డును ప్రదానం చేశారు. ఉత్తమ సర్పంచ్‌గా అవార్డు అందుకోవడంలో సహకరించిన ఎమ్మెల్యే బోడె ప్రసాద్, మాజీ ఎంపీపీ దేవినేని రాజా, ఈవో చింతా కిరణ్‌కుమార్‌లకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.


పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న నెట్టెం, టీడీపీ నేతలు

బాలకృష్ణకు పద్మభూషణ్ పురస్కారం..
ఆటోనగర్ టీడీపీ కార్యాలయంలో సంబరాలు

వన్‌టౌన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : హిందూపూర్ ఎమ్మెల్యే ప్రముఖనటుడు నందమూరి బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారం ప్రకటించిన సందర్భంగా విజయవాడ ఆటోనగర్‌లోని జిల్లా టీడీపీ కార్యాలయంలో ఆదివారం వేడుకలు జరిగాయి. టీడీపీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, రాష్ట్ర కార్యదర్శి గన్నె ప్రసాద్, కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి బాలకృష్ణకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ, తెలుగు రాష్ట్రాల్లోని వారికే గాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులకు ఇది ఎంతో సంతోషదాయకమన్నారు. సినీ, రాజకీయ, సేవా రంగాల్లో బాలయ్యబాబు (బాలకృష్ణ) విశేష కృషి చేస్తున్నారన్నారు. అమరావతిలో కూడా బసవతారకం ఆసుపత్రిని త్వరలో ప్రారంభిస్తున్నారన్నారు. పలువురు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీఆర్‌డీఏలో ప్రతి గురువారం ఓపెన్ ఫోరం

విజయవాడ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : రాజధాని ప్రాంత పరిధిలో పట్టణ ప్రణాళికా సమస్యల సత్వర పరిష్కారానికి వీలుగా సీఆర్‌డీఏ అధికారులు ఓపెన్ ఫోరం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ప్రతి గురువారం మధ్యాహ్నం ప్రత్యేకంగా నిర్వహిస్తారు. ఈ ఓపెన్ ఫోరంలో సీఆర్‌డీఏ ప్రణాళికా విభాగమంతా ప్రజలకు అందుబాటులో ఉంటుంది. భవన నిర్మాణ అనుమతులు, లే అవుట్ల అనుమతులు, వాటికి సంబంధించిన సమస్యలు, వివాదాలను ఓపెన్ ఫోరం దృష్టికి తీసుకొస్తే అప్పటికప్పుడు పరిష్కరించటానికి చర్యలు తీసుకుంటారు. లేకపోతే సమయం నిర్ణయించి పరిష్కరిస్తారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పరిధిలోని సీఆర్‌డీఏ ప్రాంతాలకు చెందిన వారంతా తమ సమస్యల పరిష్కారానికి ఈ ఓపెన్ ఫోరాన్ని వినియోగించుకోవచ్చని సీఆర్‌డీఏ అధికారులు తెలిపారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో కూడా ఓపెన్ ఫోరాన్ని నిర్వహించారు. అప్పట్లో విస్తృత స్పందన వచ్చింది. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో తిరిగి ఓపెన్ ఫోరం కార్యక్రమానికి సీఆర్‌డీఏ శ్రీకారం చుట్టింది. ప్రతి గురువారం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సీఆర్‌డీఏ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

గంజాయి బ్యాచ్ హల్‌చల్!

ఎ.కొండూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : ఎ.కొండూరు మండలం పొలిశెట్టిపాడు స్టేజీ వద్ద గంజాయి బ్యాచ్ కలకలం సృష్టించింది. ఆదివారం ముగ్గురు యువకులు పల్సర్ బైక్‌పై తిరువూరు నుంచి విజయవాడ వైపు వస్తూ ఖమ్మం జిల్లాపెనుబల్లి మండలం ముత్తగూడెంకు చెందిన బింగి కృష్ణ, అతడి భార్య దుర్గ బైక్‌పై వెళుతుండగా ఢీకొట్టారు. ప్రమాదంలో దంపతులకు, యువకులకు గాయాలయ్యాయి. ఈ ఘటనతో ముగ్గురు యువకులు బైక్ వదిలి పరారయ్యారు. స్థానికులు 108 వాహనంలో కృష్ణ దంపతులను తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యువకుల బైక్‌కు ఉన్న బ్యాగ్‌ను పరిశీలించగా సూమరు 6 కేజీల గంజాయి, కత్తిని గుర్తించి స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ కృష్ణ ఘటనా స్థలానికి చేరుకుని బైక్, గంజాయి బ్యాగ్‌ను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. యువకుల కోసం గాలిస్తున్నారు.

పాఠశాల భవనం.. పాడుబెట్టేశారు!


పిచ్చిమొక్కలతో నిరుపయోగంగా భవనం

నాటి వైసీపీ పాలకుల నిర్వాకం..

- రూ. 40 లక్షల ఉపాధి నిధులు వెచ్చించిన నిర్మాణం వృథా
- తోట్లవల్లూరు జడ్పీ హైస్కూల్‌లో సచివాలయ భవనం
- హైకోర్టు మొట్టికాయలు.. నిర్మాణ దశలోనే హైస్కూల్‌కు అప్పగింత
- పాత హాస్టల్ భవనంలో గ్రామ సచివాలయం-2 ఏర్పాటు
- వర్షానికి తడుస్తూ.. శ్లాబు పెచ్చులూడి పడుతున్న వైనం
- దినదినగండంగా సిబ్బంది కాలం వెళ్లదీత



పాఠశాల హాస్టల్ భవనంలో గ్రామ సచివాలయం-2 లోపల పెచ్చులూడి పడుతున్న శ్లాబు

పాలకుల అనాలోచిత నిర్ణయాలు.. ఎంత నష్టాన్ని కలిగిస్తాయో ఈ భవనాన్ని చూస్తే అర్థమవుతుంది. అధికారం ఉందని నిబంధనలను తుంగలో తొక్కి అడ్డగోలుగా వ్యవహరిస్తే నష్టం తప్ప ఫలితం ఉండదని తోట్లవల్లూరు జడ్పీ హైస్కూల్లో గత వైసీపీ ప్రభుత్వం నిర్మించిన గ్రామ సచివాలయ భవనం దుస్థితి రుజువు చేస్తోంది. రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన భవనం నాలుగేళ్లుగా పిచ్చిమొక్కల మధ్య ఎందుకు పనికిరాకుండా నిరుపయోగంగా తయారైంది.

(ఆంధ్రజ్యోతి-తోట్లవల్లూరు)

విద్యేతర అవసరాలకు పాఠశాలల స్థలాన్ని వినియోగించకూడదన్న నిబంధనను నాటి వైసీపీ ప్రభుత్వం తొంగలోతొక్కి, జడ్పీ అధికారులను సంప్రదించకుండా 2021లో రూ.40 లక్షల ఉపాధి నిధులతో తోట్లవల్లూరు జడ్పీ హైస్కూల్లో గ్రామ సచివాలయం-2 భవన నిర్మాణాన్ని చేపట్టింది. భవన నిర్మాణం దాదాపు పూర్తికావచ్చింది. గోడల ప్లాస్టింగ్, తలుపులు, కిటికీలు పెట్టటం, ఫ్లోరింగ్, విద్యుత్ పనులు మినహా అంతా పూర్తయింది. ఈ దశలో ప్రభుత్వ చర్యను హైకోర్టు తప్పుబట్టింది. పాఠశాలల స్థలాలను ప్రభుత్వాలు ఇష్టారీతిన తమ అవసరాలకు వినియోగిస్తే భావితరాల విద్యావసరాలకు స్థలం కొరత ఏర్పడుతుందని కోర్టు స్పష్టం చేసింది. ఏ స్థితిలో ఉన్నప్పటికీ నిర్మాణాలను నిలిపివేసి సదరు భవనాలను పాఠశాలలకు అప్పగించాలని ఆదేశించటంతో 2021 ఆగస్టులో పంచాయతీరాజ్ ఏఈ రాఘవరావు హైస్కూల్‌కు భవనాన్ని స్వాధీనపర్చారు. నాటి నుంచి నేటి వరకు ఈ భవనం నిరుపయోగంగానే ఉంది. చుట్టూ పెద్దపెద్ద పిచ్చిమొక్కలు, కాడ పెరిగి ఎవ్వరు వెళ్లలేకుండా తయారైంది. హైస్కూల్ యాజమాన్యం కూడా భవనాన్ని గాలికి వదిలేసింది. మిగిలి ఉన్న పనులను పూర్తిచేయించి విద్యావసరాలకు వినియోగించే ఆలోచన చేయకుండా భవనాన్ని పాడుపెట్టేస్తున్నారు. ఈ భవనం ఉండగా వైసీపీ ప్రభుత్వం 'నాడు-నేడు' పేరుతో హైస్కూల్లో లక్షలాదిరూపాయలను వెచ్చించి అదనపు తరగతుల భవనాలను నిర్మించి వాటిని అసంపూర్తిగా మిగిల్చింది. పాలకుల అనాలోచిత చర్యలు లక్షల ప్రజాధనాన్ని నిరుపయోగం చేస్తాయనేదానికి ఈ సచివాలయ భవనమే నిదర్శనం.

పాత హాస్టల్ భవనంలో సచివాలయం-2

తోట్లవల్లూరు గ్రామ సచివాలయం-2 భవనం హైస్కూల్‌కి అప్పగించటంతో సచివాలయాన్ని తహసీల్దార్ కార్యాలయం ఎదుట పాత హాస్టల్ భవనంలోని ఓ రూములో ఏర్పాటు చేశారు. అయితే ఈ రూము శిథిలావస్థకు చేరటంతో శ్లాబు వర్షానికి తడుస్తు కాంక్రీటు పెచ్చులూడిపడుతున్నాయి. చెదల పుట్టలు వెలిశాయి. పాములు సంచరిస్తుంటాయి. ఈ పరిస్థితిల్లో సిబ్బంది భయం భయంగా విధులు నిర్వర్తిస్తున్నారు. స్థానిక యువకులు చీకటి పడిన తరువాత సచివాలయం వద్దే మద్యం సేవించి సీసాలు పడవేయటం అపరిశుభ్రతను కలిగిస్తున్నారని సచివాలయ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరొక చోట మంచి భవనంలోకి సచివాలయాన్ని మార్చటం లేదా నూతన భవనం నిర్మించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

హౌసింగ్ సైట్.. దర్జాగా కబ్జా!

- జర్నలిస్టుల స్థలంపై వైసీపీ నేత కన్ను..
- గత పాలకుల అండతో అక్రమ నిర్మాణాలు
- ఆక్రమణలు పరిశీలించిన ఎమ్మెల్యే యార్లగడ్డ
- తక్షణం తొలగించాలని రూరల్ తహసీల్దార్‌కు ఆదేశం
- జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే యార్లగడ్డ


కబ్జాకు గురైన జర్నలిస్టుల స్థలంలో ఆక్రమణలను తొలగించాలని విజయవాడ రూరల్ తహసీల్దార్ సుగుణకు ఆదేశాలిస్తున్న యార్లగడ్డ వెంకట్రావు

గుణదల, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : 'ది విజయవాడ వర్కింగ్ జర్నలిస్టుల పరస్పర సహాయ సహకార గృహ నిర్మాణ సంఘం'కు కేటాయించిన స్థలాన్ని ఇతర వ్యక్తులు ఆక్రమించడంపై ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నున్న గ్రామ పంచాయతీ పరిధిలోని 2.15 ఎకరాల స్థలాన్ని వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో వర్కింగ్ జర్నలిస్టులకు కేటాయిస్తూ జీవో విడుదల చేశారు. ఆర్ఎస్ నెంబరు 751-1, 752-2, 752-6బిలోని 2.15 ఎకరాల భూమి ప్రభుత్వాలు మారినా నేటికీ పూర్తిస్థాయిలో నిర్ణయం తీసుకోకుండా తాత్సారం చేస్తుండటంపై ఆదివారం జర్నలిస్టులు ఆ స్థలంలో బహుజన సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నున్న గ్రామ పరిధిలోని సొసైటీ స్థలం ఆక్రమణకు గురికావడాన్ని చూసి కబ్జాదారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమకు కేటాయించిన స్థలాన్ని సంరక్షించాలని జర్నలిస్టులు ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో పాటు.. కేబినేట్, అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి పూర్తిస్థాయిలో సత్వర పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. జర్నలిస్టుల స్థలాన్నీ కబ్జాదారులు వదలకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వమే జీవో ఇచ్చి దాదాపు 17 సంవత్సరాలవుతున్నా ఇళ్ల స్థలం ఇప్పటికీ జర్నలిస్టులకు దక్కకపోవడం బాధాకరం అన్నారు. జర్నలిస్టులకు న్యాయం జరిగేంతవరకు వారికి అండగా ఉంటానన్నారు. అప్పటికప్పుడే రూరల్ తహసీల్దార్ బి.సుగుణకు ఫోన్‌చేసి తక్షణం అక్కడికి రావాలని ఆదేశించడమే కాకుండా జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని వెంటనే సర్వే చేయించి ఆక్రమణలను వెంటే తొలగించాలని ఆదేశించారు. కార్యక్రమంలో 'ది విజయవాడ వర్కింగ్ జర్నలిస్టుల పరస్పర సహాయ సహకార గృహ నిర్మాణ సంఘం' నేతలు వెంకట్రావు, సతీష్, కేశవరావు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నేత ప్రోద్బలంతోనే ఆక్రమణలు..!

ఎవరైతే మాకేంటి.. మన నాయకుడు వైఎస్ ఇచ్చిందేగా.. మనకు అడ్డేముంది అనుకున్నారో ఏమో.. సెంట్రల్ నియోజకవర్గంలో చక్రంతిప్పే వైసీపీ కీలక నేతకు ప్రధాన అనుచరుడు గురవారెడ్డి నున్న గ్రామపరిధిలో జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని దర్జాగా కబ్జాచేయడమేకాకుండా అక్కడ భారీ రేకులషెడ్ నిర్మించి అద్దెకు ఇచ్చేశాడు. ఆ పక్కనే మరో రెండు పక్కా ఇళ్ల నిర్మాణాలు జరిగిపోతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ నిర్మాణాలను అడ్డుకునే వారే లేకుండా పోయారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం.. కబ్జాలు, అక్రమ నిర్మాణాలపై అధికారులు కన్నెర్ర చేస్తుండటంతో ఇప్పటికైనా తమకు న్యాయం జరిగేలా చూడాలని వర్కింగ్ జర్నలిస్టులు కోరుతున్నారు.

అందరి సహకారంతో
జిల్లా సమగ్రాభివృద్ధి

(3వ పేజీ తరువాయి)

పనులను వేగవంతంగా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

మీకోసంలో 13,126 అర్జీల పరిష్కారం

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీ కోసం) కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 16,480 అర్జీలు వివిధ సమస్యలపై వస్తే వాటిలో 13,126 అర్జీలను ఇప్పటివరకు పరిష్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. భూమి వివాదాల అర్జీలు 4,874 వస్తే 3,478 అర్జీలను పరిష్కరించామన్నారు. సామాజిక బాధ్యత కింద సీఎస్ఆర్ నిధులు రూ.161 కోట్లతో జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు చెప్పారు. కారుణ్య నియామకాల కింద ఇప్పటివరకు జిల్లాలో 39 మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. అనంతరం వివిధ విభాగాల్లో అత్యుత్తమ సేవలు అందించిన 541 మంది అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్ బాలాజీ, ఎస్పీ గంగాధరరావు, జేసీ గీతాంజలి శర్మ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందించారు. గణతంత్ర వేడుకల కవాతు కమాండర్‌గా ఎం.సతీష్‌కుమార్ వ్యవహరించారు. డీఆర్వో చంద్రశేఖరరావు, ఆర్డీవో కె.స్వాతి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. దేశభక్తిని చాటుతూ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు అద్దం పడుతూ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను కలెక్టర్, జేసీ, ఎస్పీ పరిశీలించారు.

ప్రదక్షిణ

(3వ పేజీ తరువాయి)

దరఖాస్తు చేసుకుంటే వీఆర్వో స్థాయి నుంచి తహసీల్దార్ వరకు సంతకాలు చేసి కార్యాలయంలో కంప్యూటర్‌లో వివరాలు నమోదు చేస్తున్నారు. అయితే, సంబంధిత వివరాలు ఆన్‌లైన్‌లో కనిపించడం లేదు. రైతులు పంటరుణాల కోసం బ్యాంకులకు వెళ్తే భూమి వివరాలు, పట్టాదారు పాస్ పుస్తకాల వివరాలు వెబ్‌ల్యాండ్‌లో కనిపించడం లేదని బ్యాంకు అధికారులు చెప్పి రైతులకు పంటరుణాలు ఇవ్వట్లేదు. దీంతో రైతులు వీఆర్వోల చుట్టూ తిరుగుతున్నారు. వీఆర్వోలేమో కంప్యూటర్‌లో వివరాలు నమోదు చేశామని, త్వరలో వస్తాయని చెబుతున్నారు. నెలల తరబడి పట్టాదారు పాస్ పుస్తకాలు రాకపోవడంతో రైతులు రెవెన్యూ అధికారులపై ఒత్తిడి తెచ్చి కంప్యూటర్‌లో పరిశీలిస్తున్నారు. తీరా.. అవి నమోదైనట్టుగా చూపడంలేదు. ఈ పరిస్థితి 5 నెలలుగా కొనసాగుతోందని రైతులు, వీఆర్వోలు చెబుతున్నారు. గతంలో ఉత్తర, దక్షిణ మండలాలకు సంబంధించిన భూముల వివరాలు ఒకే కంప్యూటర్‌లో నమోదు చేసేవారు. ప్రస్తుతం ఉత్తర మండల వివరాలు కనిపిస్తుండగా, దక్షిణ మండలానికి సంబంధించిన వివరాలు కనిపించలేదని వీఆర్వోలు అంటున్నారు. వారం క్రితం దక్షిణ మండల కార్యాలయాన్ని వేరు చేసి నీటిపారుదల శాఖ అతిథి గృహంలోకి మార్చారని, ఇప్పటికైనా భూమి రికార్డులను సరిచేసి రైతుల ఇబ్బందులను తొలగించాలని రైతులు, వీఆర్వోలు కోరుతున్నారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం..

గతంలో ఒకే మండలంగా ఉన్న మచిలీపట్నం మండలాన్ని ఉత్తర, దక్షిణ మండలాలుగా విభజించిన సమయంలో దక్షిణ మండల తహసీల్దార్ డిజిటల్ సంతకం జారీ చేయడంలో కొంత జాప్యం జరిగింది. ఇటీవలే దక్షిణ మండలాన్ని వేరే కార్యాలయంలోకి మార్చాం. సాంకేతిక సమస్యలన్నీ త్వరలో పరిష్కరిస్తాం. రైతులకు ఏమైనా ఇబ్బందులుంటే నా దృష్టికి తీసుకురావాలి. వెంటనే పరిష్కరిస్తాను.

- మధుసూదనరావు, దక్షిణ మండల తహసీల్దార్

ఆదాయం తెచ్చుకుంటారా!

(3వ పేజీ తరువాయి)

వ్యక్తి లీజు గడువు ముగుస్తోంది.

ఆర్టీసీ అధికారులతో కమిటీ ఏర్పాటు

కొద్ది నెలల్లో ఈ స్థలం లీజు గడువు ముగుస్తున్న నేపథ్యంలో ఆర్టీసీ అధికారులు ఇప్పటి వరకు తమపై వస్తున్న విమర్శలను దృష్టిలో పెట్టుకుని ఒక కమిటీని ఏర్పాటు చేశారు. లీజు గడువు ముగిసిపోనున్న నేపథ్యంలో ఏం చేయాలన్నదానిపై ఉన్నతాధికారులకు కమిటీ రిపోర్టు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ కమిటీ ఇప్పటికే పని ప్రారంభించింది. ప్రస్తుత లీజుదారుడు ఏ విధంగా ఆదాయం పొందుతున్నాడో గమనించి ఫ్రూట్ స్టాల్, పార్కింగ్ స్టాండ్, క్యాంటీన్లు, హోటల్, డార్మిటరీలు ఇలా విడివిడిగా టెండర్లు పిలిచి అద్దెకు ఇవ్వాలన్న ఆలోచనలను చేస్తోంది. ఇదే సందర్భంలో పాత లీజుదారుడు కూడా దీనిని మళ్లీ బీవోటీ విధానంలో కారుచౌకగా దక్కించుకునేందుకు ప్రయత్నాలు తీవ్రంగా చేస్తుండటంతో ఆర్టీసీలో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. విలువైన స్థలాన్ని కొందరి ప్రయోజనాల కోసం కట్టబెట్టవద్దని సంస్థ ప్రయోజనాల కోసం టెండర్లు పిలవటం ద్వారా పోటీ పెంచాల్సిందిగా విజ్ఞప్తులు వస్తున్నాయి. ఆర్టీసీ ఉన్నతాధికారులు ఏం చేస్తారో వేచి చూడాల్సిందే.

చెరువులా.. ఈ-6 రోడ్డు

- సచివాలయం- హైకోర్టు మధ్య కీలకమైన రోడ్డు
- ఈ రోడ్డు పక్కనే సీఎం చంద్రబాబు స్థలం
- పైపులైను లీకై మోకాలి లోతు మేర నిలిచిన నీరు
- పట్టించుకునే నాథుడు లేక చెరువులా మారిన వైనం
- గత వైసీపీ పాలనలోనూ ఇదే దుస్థితి
- రోడ్డును తవ్వి కంకర దొంగిలించిన దుండగులు


చెరువును తలపిస్తున్న ఈ-6 రోడ్డు

గుంటూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : రాజధాని నిర్మాణంలో కీలకమైన ఈ-6 రోడ్డు చెరువులా మారింది. రాజధానిలో కీలక ప్రాంతాలను కలిపే ఈ రోడ్డు మోకాలి లోతు నీటిలో మునిగి రాకపోకలకు పనికిరాకుండా పోయింది. మూడు నెలలుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు. వెలగపూడిలోని సచివాలయానికి నీరు సరఫరా చేసే పైపులైను పగిలిపోవడంతో రోడ్డుపై నీరు నిలిచి, ఆనవాలు కూడా మిగలలేదు. ప్రస్తుతం వెలగపూడిలోని అసెంబ్లీ, సచివాలయం వెనుక భాగంలో ఉండే ఈ రోడ్డులో సచివాలయాన్ని, నేలపాడులో హైకోర్టు భవనాన్ని కలిపే కీలకమైన రోడ్డు. తాజాగా నిర్మాణం చేపట్టిన శాశ్వత సచివాలయం, హైకోర్టు, అసెంబ్లీలకు అత్యంత చేరువలో ఉండే రహదారి ఈ-6 రోడ్డు. ఆ కారణంగానే ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఈ రోడ్డును ఆనుకునే స్థలాన్ని కొనుగోలు చేశారు. అంతటి కీలకమైన ఈ రహదారి నీట మునిగిపోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

పెరిగిన దూరం..

ఈ-6 రోడ్డు వినియోగంలోకి వస్తే రాజధానిలోని మందడం, వెలగపూడి, తుళ్లూరుల మధ్య దూరం మూడొంతులకుపైగా తగ్గుతుందని రాజధానివాసులు చెబుతున్నారు. ఈ-6 రోడ్డు ద్వారా సచివాలయం నుంచి హైకోర్టుకు వెళ్లడానికి 2 కి.మీ ప్రయాణిస్తే సరిపోతుందని, ఇప్పుడు చుట్టూ తిరిగి 8 కి.మీ వెళ్లాల్సి వస్తోందని చెబుతున్నారు. వెలగపూడి నుంచి తుళ్లూరు పెట్రోలు బంకుకు ఈ రోడ్డు ద్వారా 3 కి.మీ ప్రయాణిస్తే చేరుకోవచ్చని, ఇప్పుడు 10 కి.మీ ప్రయాణించాల్సి వస్తోందని అంటున్నారు. ఇంతటి ప్రాధాన్యమున్న రోడ్డును నిర్లక్ష్యంగా వదిలేయడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఆది నుంచి సమస్యాత్మకం..

రాజధాని మాస్టర్ ప్లాన్‌లో భాగంగా ప్రస్తుత సచివాలయం, హైకోర్టును కలిపే విధంగా ఈ-6 రోడ్డును రూపొందించారు. కంకర వేశారు. పూర్తిస్థాయి రోడ్డు వేసేలోగా ప్రభుత్వం మారిపోయింది. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక రాజధానిని, రోడ్లను పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో దొంగలు రోడ్డును తవ్వుకుని కంకర ఎత్తుకుపోయారు. దీంతో రోడ్డు గుంతగా మారింది. వర్షాకాలం వస్తే రోడ్డుపై నీళ్లు నిలిచి క్రమంగా చెరువులా మారిపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా ఈ రోడ్డును పట్టించుకోలేదు. ఇప్పటికీ నీరు అలానే ఉంది. దీనికి కారణం సచివాలయానికి నీటిని సరఫరా చేసే పైపులైను పగిలిపోవడమే. ఆ పైపునకు మరమ్మతులు చేయకుండా వదిలేయడంతో నీరు మొత్తం రోడ్డు మీద నిలిచిపోతోంది. అధికారులు తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

సీఎం సతీమణికీ తప్పని ఇక్కట్లు

ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు రాజధాని నేలపాడులో స్థలం కొనుగోలు చేశారు. ఆ స్థలాన్ని చూసేందుకు ఆయన సతీమణి భువనేశ్వరి అటువైపుగా వచ్చారు. ఆ రోడ్డులో రాకపోకలకు అవకాశం లేకపోవడంతో చుట్టూ తిరిగి వెళ్లాల్సి వచ్చింది.

క్యాలెండర్ ఆవిష్కరణ

గుడివాడ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : సచివాలయ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసి, నూతనంగా ఎన్నికైన సభ్యులు క్యాలెండర్‌ను ముద్రించడం అభినందనీయమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ఆదివారం ప్రజావేదికలో క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసి యేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రాజు, శంకరరావు, ఉపాధ్యక్షులు కొడాలి సునీత, కోశాధికారి రవికుమార్, సంయుక్త కార్యదర్శి నాగరాజు, సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాము






గుడివాడ డీఎస్పీ కార్యాలయం వద్ద... ఆర్డీవో కార్యాలయం వద్ద .. గుడ్లవల్లేరులో పోలీస్ స్టేషన్‌లో .. పామర్రు జనసేన పార్టీ కార్యాలయవం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త నరేష్

మురిసిన మువ్వన్నెల జెండా

● ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం
● అంబేడ్కర్, గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన నేతలు, అధికారులు

గుడివాడ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : భారతదేశ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో జి. బాలసుబ్రహ్మణ్యం, డీఎస్పీ కార్యాలయం వద్ద డీఎస్పీ వి.ధీరజ్ వినీల్, మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఎన్టీఆర్ స్టేడియం వద్ద ఆర్డీవో జి.బాలసుబ్రహ్మణ్యం, ప్రజావేదిక వద్ద ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, విశ్వభారతి పాఠశాల వద్ద ఛైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ, విద్యావికాస్ పాఠశాల వద్ద పాఠశాల డైరెక్టర్ ఎం.సుబ్బారావు, ది గుడివాడ క్లబ్ వద్ద కార్యదర్శి నిమ్మగడ్డ శివశంకర్, డా.బి.ఆర్ అంబేడ్కర్ భవన్ వద్ద ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షులు పొంగులేటి జయరాజు, ఎఎన్ఆర్ కళాశాలలో కళాశాల పాలకవర్గ అధ్యక్షులు ఎల్ఆర్‌కే ప్రసాద్, డా.కెకెఆర్స్ గౌతమ్ పాఠశాలలో ప్రిన్సిపాల్ పి.లక్ష్మీప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.



గుడివాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో..

గుడివాడ రూరల్ : భారతీయులు స్వేచ్ఛగా తమ జీవితాన్ని గడిపిన రోజు జనవరి 26 అని ఎంపీపీ గద్దె పుష్పరాణి అన్నారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో విష్ణుప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు. మల్లాయిపాలెం, బిళ్లపాడు, చౌటపల్లి మోటూరు తది తర గ్రామపంచాయతీల్లో జాతీయ జెండాలు ఎగుర వేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వాసిరెడ్డి రామకోటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. మండల వ్యవసాయ శాఖ ఏడీఏ కార్యాల యంలో ఏడీఏ నిమ్మగడ్డ రమాదేవి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. బొమ్ములూరు లారీ స్టాండ్‌లో లారీ యజమానుల అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి స్వీట్లు పంచుకున్నారు. మాజీ ఎంపీపీ గుత్తా శివరామకృష్ణ, లారీ ఓనర్లు తదితరులు పాల్గొన్నారు.




గుడివాడ ప్రజావేదిక వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. అలినఖీపాలెంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా

నందివాడ : వాడవాడలా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాలు ఎగురవేశారు. నందివాడ మండలంలో తహసీల్దార్ రఘురామిరెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాసరావు, లక్ష్మీనరసింహాపురంలో మండల టీడీపీ అధ్యక్షులు దానేటి సన్యాసిరావు, పొలుకొండలో ఉప్పల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి అంబేడ్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యేల ఆదాము, రాధాకృష్ణ, మనిముక్కు వేణు, ప్రభాకర్‌రావు, వెంకట రంగారావు, శ్రీనివాసరావు, ఝాన్సీ కుమారి,పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు మండలంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గుడ్లవల్లేరు పంచాయతీ కార్యాలయం, మండల కార్యాలయాల్లో ఎంపీడీవో విజయ సారథి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లోకరాజు, గుడ్లవల్లేరు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సత్యనారాయణ, లయన్స్ క్లబ్‌లో అధ్యక్షులు శశికళ జాతీయ జెండా ఎగురవేశారు.

పామర్రు : పామర్రులో గణతంత్ర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ప్రైవేటు కార్యా లయాలు, గ్రంథాలయాలు, గ్రామసచివాలయాలు, రైతు బజారులో మువ్వన్నెల పతాకాల్ని ఎగురవేశారు. జనసేనపార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇన్‌చార్జి తాడిశెట్టి నరేష్ ఆ పార్టీశ్రేణులతో కలిసి జాతీయజెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవికాంత్, పోలీసు స్టేషన్‌లో సీఐ శుభాకర్, మండల కార్యాలయంపైన ఎంపీడీవో కెజ్యోతి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి అబ్దుల్‌సలీం, వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద ఏవో శివనాగరాణి, ఎలకుర్రు పీఏసీఎస్‌వద్ద, కేడీటీ ట్రస్టులో కాశీనాధుని నాగేశ్వరావు పంతులు, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో భానుశ్రీ జాతీయ పతాకాలను ఎగురవేశారు.

కూచిపూడి : మొవ్వ మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర కళాపీఠంలో వైస్ ప్రిన్సిపాల్ చింతా రవిబాలకృష్ణ జెండా ఆవిష్కరించగా, పలువురు నాట్య అధ్యాపకులు, విద్యా ర్థులు పాల్గొన్నారు. మొవ్వ మండల కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో జె.విమాదేవి, ఎంపీపీ ఇందిరా పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంతోపాటు కూచిపూడి పోలీస్ స్టేషన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఐసీడీఎస్, సబ్‌రిజిస్ట్రార్, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి.



భట్లపెనుమర్రులో పింగళి వెంకయ్య విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న తహసీల్దార్ మస్తాన్, ఇతర అధికారులు

● జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య స్వగ్రా మమైన మొవ్వ మండలం భట్లపెనుమర్రులో గణతంత్ర దినోత్సవ వేడుకలను రెవెన్యూ, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కె.మస్తాన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సర్పంచ్ మట్టా ఇందిరా, ఉపసర్పంచ్ చలసాని వెంకటరత్నం, పలువురు వీఆర్వోలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పమిడిముక్కల : పమిడిముక్కల మండలంలో గణతంత్రదినోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. అలినఖీపాలెంలో సర్పంచ్ సుల్తానాబేగం మీర్జా తన తాత మీర్జా నజుముల్ హసన్ జ్ఞాపకార్థం నిర్మించిన 40 అడుగు జెండా స్థూపం వద్ద జాతీయ జెండాను ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ఆవిష్కరించారు. అనంతరం సీసీ రోడ్లు ప్రారంభించారు. మీర్జాబసాలి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు : తోట్లవల్లూరు మండలంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రవికాంత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సిబ్బంది పాల్గొన్నారు. ఇంకా పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.



తోట్లవల్లూరులో..

పెదపారుపూడి : మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సీతామహాలక్ష్మి, తహసీల్దార్ కార్యాలయం వద్ద వై.రంగారావు, వానపాముల సచివాలయం వద్ద సర్పంచ్ పాతూరి రమేష్ జాతీయ జెండాలను ఎగురవేశారు. జమి దింట కుర్రులో పంచాయతీ వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చిత్రప టానికి పూలమాల వేసి సర్పంచ్ పూనుకొల్లు శివరామ ప్రసాద్ నివాళులర్పించారు.



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజా

150 మందికి వైద్య పరీక్షలు

పమిడిముక్కల, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : హోప్ సూపర్ స్పెషాలిటీ ఆధ్వర్యంలో ఆదివారం అలినఖీపాలెంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా ప్రారంభించారు. ఉయ్యూరుకు చెందిన ఇమ్మానుయేల్ ట్రస్టు ఆధ్వర్యంలో 150 మందికి వైద్య సేవలందించారు. సర్పంచ్ సుల్తానాబేగం తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘ నాయకులు

రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ప్రమాణస్వీకారాన్ని జయప్రదం చేయండి

గుడివాడ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : విజయ వాడలో ఈ నెల 28న జరిగే నాయీ బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారానికి నాయీ బ్రాహ్మణ సోదరులు తరలి వచ్చి విజయవంతం చేయలని టీడీపీ నాయకులు దేవరపల్లి కోటి పిలుపునిచ్చారు. ఆదివారం ఈ సంద ర్భంగా పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు విక్కతి పోతురాజు, పాణేశ్వరరావు, నాని తదితరులు పాల్గొన్నారు.



కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నాయకులు

మర్యాదపూర్వక కలయిక

● కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన బీజేపీ నాయకులు

గుడివాడ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు లక్ష్మణ్‌లను ఆదివారం బీజేపీ గుడివాడ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వలపర్ల వెంకటేశ్వరరావు, అసెంబ్లీ కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, నందివాడ మండల నాయకులు సంగటి త్రినాధ్, విక్కుర్తి జగదీష్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

కొనసాగుతున్న పోస్టుకార్డు ఉద్యమం

గుడివాడ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : గుడివాడ - కంకిపాడు రహదారిని అభివృద్ధి పరచాలని కోరుతూ భవిష్యత్ భద్రతా దళం చేపట్టిన పోస్టుకార్డు ఉద్యమం కొనసాగుతుంది. ఆదివారం స్థానిక ఎన్టీ ఆర్ స్టేడియంలో సంతకాల సేకరణను దళం వ్యవస్థాపకులు మురళీ కృష్ణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో భద్రతా దళం సభ్యులు పాల్గొన్నారు.



స్టేడియంలో సంతకాలు సేకరిస్తున్న మురళీకృష్ణ



అవార్డు సాధించిన అధ్యాపకురాలు,విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

అధ్యాపకురాలికి అభినందన

గుడ్లవల్లేరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ స్థాయి పోటీల్లో గుడ్లవల్లేరు వి.వి.ఐ.పి.ఎస్ ఫార్మసీ కళాశాల అధ్యాపకురాలు, విద్యార్థినులు విజయం సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ ఎ.లక్ష్మణరావు అన్నారు. విజయవాడ కె.వి.ఎస్.ఆర్. సిద్ధార్థ కాలేజి ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ వారు నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో ప్రతిభ చూపిన అధ్యాపకురాలు ఎం.హారికను, విద్యార్థి జోషితను అభినందించారు.

మద్యం అమ్ముతున్న ఇద్దరి అరెస్టు

ఉయ్యూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : ఉయ్యూరులో ఆదివారం అక్రమంగా మద్యం అమ్ముతున్న ఇద్దరి నుంచి 45 మద్యం సీసాలు, రూ. 1,360 నగదు స్వాధీన పరుచుకున్నట్టు పట్టణ ఎస్సై విశ్వనాథ్ తెలిపారు. వీరమ్మ ఆలయం సమీపాన ఉయ్యూరు కుమారి నుంచి 34 సీసాలు, రూ. 1,360 నగదు, సాయిమహల్ సెంటర్‌లో నెరుసు సీతయ్య నుంచి 11 సీసాలు స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

చికెన్, మటన్ దుకాణాలు మూత

తోట్లవల్లూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : రిపబ్లిక్ డే సందర్భంగా ఆదివారం తోట్లవల్లూరులో పోలీసులు చికెన్, మటన్, చేపల విక్రయాలను నిలిపివేశారు. ఎక్కడా ఒక్క దుకాణాన్ని తెరవకుండా అడ్డుకున్నారు. గతంలో ఎప్పుడు ఈ విధంగా నియంత్రణ చేయలేదు. నూతనంగా వచ్చిన ఎస్సై అవినాష్ ఈ చర్యలు చేపట్టారు. కాగా మిగతా గ్రామాల్లో చికెన్, మటన్ దుకాణాలు యథావిధిగా నడిచాయి. బెల్టుషాపుల్లో మద్యం విక్రయాలు జరిగాయి.



తోట్లవల్లూరులో మూతపడిన చికెన్, మటన్ దుకాణం



గుడ్లవల్లేరులో మంద కృష్ణ చిత్రపటం వద్ద డప్పుకొట్టి అభినందనలు తెలుపుతున్న అభిమానులు

మంద కృష్ణమాదిగకు అభినందనల వెల్లువ

గుడ్లవల్లేరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : ఎంఆర్పీఎస్ నాయకుడు మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం పట్ల మండల ఎంఆర్పీఎస్ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గుడ్లవల్లేరు ప్రధాన కూడలిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బుల్లా కింగ్, రాయళ్ల ప్రభాకరరావు, శ్రీకాంత్, రాఘవ, సురేంద్ర, రవి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పామర్రు : కేంద్ర ప్రభుత్వం ఎంఆర్పీఎస్ నాయకుడు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ ప్రకటించడం హర్షణీయమని పామర్రు బీజేఆర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు చాట్ల మస్తాన్‌రావు, చాట్ల రామారావు అన్నారు. ఆదివారం చాట్లవానిపురంలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికిపూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రిమ్మనపూడి సర్పంచ్ గూడవల్లి దామోదరరావు, అనపర్తి గుప్తా, మునిపల్లి పండు, గోవర్ధన్, చాట్ల పెద అర్జున్, ముళ్లపూడి జయరాజు పెనుమాక వెంకటేశ్వరరావు, కొలకలూరి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



పామర్రు చాట్లవానిపురంలో జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న బీజేఆర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

మునిగిపోయే నావ వైసీపీ

కంకిపాడు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో వైసీపీ మునిగిపోయే నావ లాంటిదని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. మండలంలోని దావులూరు గ్రామానికి చెందిన అగ్రికల్చర్ మాజీ ఛైర్మన్, వైసీపీ నాయకుడు చాట్ల విజయబాబుతో పాటు మరో 20 మంది వైసీపీ నాయకులు బోడె ప్రసాద్ సమక్షంలో ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు సుదిమళ్ల రవీంద్ర, జల్లె కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	140, 149, 160
చికెన్ విత్ స్కిన్	270
చికెన్ స్కిన్‌లెస్	280

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.480

జాతీయ ఖో-ఖో పోటీలకు చీఫ్ రిఫరీగా మడకా

గుడివాడ, జనవరి 26(ఆంధ్రజ్యోతి) : ఈ నెల 28 నుండి ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హార్దినిలో జరుగు 38వ జాతీయ క్రీడల్లో భాగంగా నిర్వహించే ఖో-ఖో పోటీలకు చీఫ్ రిఫరీగా గుడివాడ ఎస్.పి.ఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాల వ్యాయామోపాధ్యాయులు మడకా ప్రసాద్ ఎంపికైనట్లు ఖో-ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి ఎం.ఎస్ త్యాగి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. మడకా ఎంపిక పట్ల రాష్ట్ర ఖో-ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.సీతారామిరెడ్డి, జిల్లా చైర్మన్‌శ్రీనివాసరావు, సత్యప్రసాద్, తదితరులు అభినందించారు.



ఓల్డ్ హౌసింగ్ బోర్డు కాలనీలో శిథిలమైన రోడ్డు





ఓల్డ్ హౌసింగ్‌బోర్డు కాలనీలోని పార్కులో వెలగని దీపాలు, విరిగిన కుర్చీలు

సమస్యల లోగిళ్లు

మచిలీపట్నం ఒకటో డివిజన్‌లో అన్నీ అవస్థలే..

కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో మంగళవారం ఉదయం 11 గంటలకు ఓల్డ్ హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్వహించనున్న 'అక్షరం అండగా... పరిష్కారమే అజెండాగా' 'ఆంధ్రజ్యోతి-ఏబిఎన్' చేపట్టే కార్యక్రమంలో డివిజన్ ప్రజలు తమ సమస్యలను ఏకరువుపెట్టనున్నారు. కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారు. ప్రజలు తమ సమస్యలను ఈ వేదిక ముందు ఉంచితే ఆ సమస్యలను 'ఆంధ్రజ్యోతి' అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తుంది. ఇదొక చక్కటి వేదిక. ఈ వేదికను ప్రజలు వినియోగించుకుని తమ సమస్యలకు పరిష్కారమార్గం చూపించేందుకు 'ఆంధ్రజ్యోతి' తనవంతుగా ప్రజల పక్షాన నిలవనుంది. డివిజన్‌లో పర్యటించి స్థానిక ప్రజలు, కార్పొరేటర్‌ను 'ఆంధ్రజ్యోతి' పలకరించింది. ఈ సందర్భంగా అక్కడి సమస్యలను మంగళవారం చెప్పేందుకు బాధితులు ముందుకు వస్తున్నారు.





(మచిలీపట్నం టౌన్ - ఆంధ్రజ్యోతి)

మచిలీపట్నం 1వ డివిజన్‌లో ఓల్డ్ హౌసింగ్ బోర్డు కాలనీతో పాటు న్యూ హౌసింగ్ బోర్డు, సోమలీల, దేవుడిచెరువు, ఆనందపేట, పీకేఎం కాలనీలున్నాయి. ఇక్కడ 1232 ఇళ్లలో ప్రజలు ఉంటున్నారు. ఓల్డ్‌హౌసింగ్, న్యూ హౌసింగ్ కాలనీల్లో ఎక్కువ మంది ఉద్యోగులు, అధికారులు, విశ్రాంత ఉద్యోగులు, వ్యాపారులు నివశిస్తుండగా దేవుడిచెరువు, పీకేఎం కాలనీ, ఆనందపేటలో రెక్కాడితే డొక్కాడని కార్మికులు ఉంటున్నారు. డివిజన్‌లో ఓల్డ్ హౌసింగ్ బోర్డు కాలనీ దాదాపు 50 ఏళ్ల క్రితం ఏర్పడింది. ఈ కాలనీలో రోడ్లు కొన్ని శిథిలమయ్యాయి. పార్కుకు ఎదురుగా ఉన్న రోడ్డుపై గుంతలు ఎక్కువగా ఉండటం వల్ల ప్రజలు రాత్రిపూట ప్రమాదానికి గురవుతున్నారు. ఓల్డ్ హౌసింగ్ బోర్డు కాలనీలో కొన్ని డ్రెయిన్లలో మురుగునీరు పారడం లేదు. దీంతో దోమలబెడద ఎక్కువగా ఉంది. కాగా డివిజన్‌లో కొత్తగా 50 మంది రేషన్ కార్డుల కోసం, 30మంది సామాజిక పెన్షన్ల కోసం, 40మంది ఇళ్లస్థలాల కోసం ఎదురు చూస్తున్నారు. ఉచిత కుళాయిల కోసం 30మంది దరఖాస్తు చేసుకున్నారు. ఓల్డ్ హౌసింగ్ బోర్డు కాలనీలోని పార్కు గతంలో సుందరంగా ఉండేది. మచిలీపట్నంలోని ప్రధాన పార్కు తరువాత ఈ పార్కుకు సందర్శకులు ఎక్కువగా వస్తుండేవారు. అయితే పార్కులోని బెంచీలు విరిగిపోయాయి. వాకింగ్ ట్రాక్ పాడయింది. లైట్లు వెలగడం లేదు. గ్రంథాలయంలో పుస్తకాలు అందుబాటులో ఉంచాలని పాఠకులు కోరుతున్నారు. ఆనందపేట, దేవుడిచెరువు, పీకేఎం కాలనీల్లో తాగునీటి సమస్య నెలకొని ఉంది. కుళాయిలు కావాలని ప్రజలు కోరుతున్నారు.

కోతుల బెడద..

ఓల్డ్ హౌసింగ్, న్యూ హౌసింగ్ బోర్డుల్లో కోతుల బెడద ఎక్కువగా ఉంది. ఇళ్లలోకి వచ్చి అన్నం పళ్లేలను కోతులు లాక్కెళ్లిపోతున్నాయి. కోతులు యథేచ్ఛగా చేస్తున్న ఆగడాలకు వృద్ధులు, పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారు. గతంలో కోతులను పట్టించారు. మరి కొంతకాలం కొండముచ్చులను తీసుకువచ్చారు. ఇప్పుడా ప్రక్రియ నిలిచిపోవడంతో కోతుల బెడద పెరిగిపోయింది. కాలనీల్లో ప్రజలు కోతుల ఆగడాలు అరికట్టేందుకు కొండ ముచ్చులను తీసుకురావాలని అధికారులను కోరుతూనే ఉన్నారు. అయితే అధికారులు ఇక్కడి కాలనీ వాసుల మొర ఆలకించడం లేదు.

ఆర్టీసీ బస్సు స్టేజీ ఏర్పాటు చేయాలి

గతంలో ఆర్టీసీ బస్సులు ఎక్కువగా బైపాస్ రోడ్డులోని హౌసింగ్ బోర్డు కాలనీ మీదుగా వెళ్ళేవి. ఇప్పుడు విజయవాడ వెళ్ళే ఆర్టీసీ బస్సులను కోనేరుసెంటర్ మీదుగా ఎక్కువ పంపుతున్నారు. కొన్ని బస్సులనైనా బైపాస్‌రోడ్డు మీదుగా పంపితే ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. హౌసింగ్ బోర్డు కాలనీల్లోని మూలమలుపుల్లో ఉన్న కల్వర్టులు శిథిలమయ్యాయి. కాగా పికెఎం కాలనీలో పారిశుధ్య లోపం కనబడుతోంది. దేవుడిచెరువులో డ్రైనేజీ సమస్య తీవ్రంగా నెలకొంది. కొత్త హౌసింగ్ బోర్డు కాలనీలో ప్రహరీగోడ కట్టారు కానీ పార్కు అభివృద్ధి కాలేదు. కొత్త హౌసింగ్ బోర్డు కాలనీలో దొంగ బెడద ఎక్కువగా ఉంది. వీధుల్లో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. నాలుగు రోడ్ల కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. పాత హౌసింగ్ బోర్డు కాలనీలో అపార్ట్‌మెంట్ పక్కన ఉండే ఖాళీ స్థలాల్లో నీటి నిల్వ ఎక్కువగా ఉండటంతో దోమల బెడద అధికంగా ఉంది. 15 మంది పారిశుధ్య కార్మికులకు 11 మంది మాత్రమే ఉన్నారు. వైన్‌షాపు ఎదురుగా పాత హౌసింగ్ బోర్డు కాలనీకి వెళ్ళే వంతెనపై రాత్రింబవళ్ళు మందుబాబుల ఆగడాలు ఎక్కువగా ఉన్నాయి.



ఓల్డ్ హౌసంగ్ బోర్డు కాలనీలో పారని మురుగు కాల్వ

సాధ్యమైనంత వరకు పనులు చేస్తూనే ఉన్నా..

కార్పొరేటర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం తాగునీటి సమస్య పరిష్కరించేందుకు కృషి చేశా. గతంలో ఓల్డ్ హౌసింగ్, న్యూ హౌసింగ్ బోర్డుల్లో గంట మాత్రమే తాగునీరు వచ్చేది. ఇప్పుడు మరో గంట తాగునీటిని సరఫరా చేయిస్తున్నా. పీకేఎం కాలనీలో డ్రెయిన్లు అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తున్నా. న్యూ హౌసింగ్ బోర్డు కాలనీలో పార్కు అభివృద్ధి చేద్దామనుకున్నాం. అయితే పార్కుకు కేటాయించిన రూ. 65 లక్షల నిధులను పంచాయతీరాజ్ కాలనీలోని పార్కుకు డైవర్ట్ చేశాం. ఓల్డ్ హౌసింగ్ బోర్డు కాలనీలో పార్కును అభివృద్ధి చేయాల్సి ఉంది. కేవలం జనరల్ ఫండ్స్‌తో అభివృద్ధి పనులు చేయడం కష్టమే. స్పెషల్ ఫండ్స్ కోసం ఎదురు చూస్తున్నాం.

\- జోగి చిరంజీవి, కార్పొరేటర్



విరిగిపోయిన బెంచీలు



ఉపకార వేతనాలు పంపిణీ చేస్తున్న నేతలు

విద్యాట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకం

చల్లపల్లి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : ప్రతిభావంతులైన విద్యార్థుల విద్యాభివృద్ధికి గొర్రెపాటి విద్యాట్రస్ట్ అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు కొనియాడారు. చల్లపల్లి విజయా అకాడమీలో గొర్రెపాటి వెంకట్రాయులు..ఉదయభాస్కరమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపకారవేతనాల పంపిణీ కార్యక్రమం ఆదివారం ఇర్వహించారు. ఇంటర్ నుంచీ పీజీ వరకు చదువుతున్న 148 మంది ప్రతిభావంతులైన విద్యార్థినీ, విద్యార్థులకు విద్యాట్రస్ట్ ఛైర్మన్, ప్రవాస భారతీయులు గొర్రెపాటి రంగనాథ బాబు రూ.9.68లక్షల ఉపకార వేతనాలు అతిథులతో కలిసి పంపిణీ చేశారు. కరస్పాండెంట్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలోతహసీల్దార్ డి.వనజాక్షి, సీఐ కె.ఈశ్వరరావు, పాల్గొన్నారు.



మచిలీపట్నం లేడీయాంప్తిల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రదర్శన



27వ డివిజన్ సచివాలయం వద్ద జాతీయజెండాను ఎగురవేసిన టీడీపీ కార్పొరేటర్ చిత్తజల్లు నాగరాము



గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరించిన కూటమి నాయకులు

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

వాడవాడలా జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

మచిలీపట్నం టౌన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : గణతంత్ర దినోత్సవం సందర్భంగా మచిలీపట్నం పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు దేశభక్తిని చాటి చెప్పాయి. ఈ ప్రదర్శనల్లో నిర్మలా హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన పదరా... పదరా అంటూ ప్రదర్శించిన దేశభక్తి గేయానికి మొదటి బహుమతి లభించింది. సెయింట్ జాన్స్ హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన తిరంగా జెండా అంటూ నిర్వహించిన నృత్యాంశానికి ద్వితీయ బహుమతి లభించింది. ఎస్‌వీ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ విద్యార్థులు అమరావతి అంశాన్ని ప్రదర్శించారు. తెలుగునాట జన్మించిన వీరులు, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో విద్యార్థులు ప్రదర్శించిన ఈ అంశానికి తృతీయ బహుమతి లభించింది.నాగాయలంక విద్యార్థులు నిర్వహించిన వందేమాతరం జానపద నృత్యం ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ బాలాజీ, జిల్లా ఎస్పీ గంగాధరరావు, జేసీ గీతాంజలి శర్మ ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందచేశారు. ప్రదర్శనలో పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

పెడన : పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన వేడుకలలో కమిషనర్ ఎం. గోపాలరావు జాతీయ జెండాను ఎగురవేశారు. శాఖా గ్రంథాలయంలో ఛైర్‌పర్సన్ కటకం నాగకుమారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రంథాలయ కమిటీ చైర్మన్ మల్లిఖార్జునప్రసాద్, గ్రంథాలయ అధికారి బసవేశ్వరరావు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. రైల్వేగేటు సెంటర్‌లోని కాంగ్రెస్ స్థూపం వద్ద పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సిహెచ్.వి. అప్పారావు జాతీయ జెండాను ఎగురవేశారు. నాగేశ్వరరావు, లింగాల సుధాకర్, రాగి రమేష్, కె.వి. నాగభూషణం తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గూడూరు: గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం గూడూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ డి. రాజ్యలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ మధుసూదనరావు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మచిలీపట్నం టౌన్ : మచిలీపట్నంలోని నోబుల్ కళాశాలలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఆశాలత, కృష్ణా విశ్వవిద్యాలయంలో ఉపకులపతి ఆర్. శ్రీనివాసరావు, కానూరు గ్రామంలో జిల్లా తెలుగురైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ జాతీయ జెండా ఎగురవేశారు. మిఠాయిలు పంచారు. చిలకలపూడి పాఠశాలలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులు వి. బాలనాగలక్ష్మి, చరిష్మారత్నమణిలకు ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున రూ. 2 లక్షలు అందజేశారు.

మచిలీపట్నం టౌన్ : మచిలీపట్నంలోని హిందూ కళాశాలలో జరిగిన రి పబ్లిక్ డే వేడుకల్లో కళాశాలల అనుబంధ సంస్థల కార్యదర్శి డి.జి. శాస్త్రి, కమిటీ సభ్యుడు దింటకుర్తి ప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం. కుటుంబరావులు హాజరయ్యారు. జిప్లస్ 3 ఇళ్ళ వద్ద మునిసిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ జాతీయ జెండా ఎగురవేశారు.

జిల్లాకోర్టు ఆవరణలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రధానన్యాయమూర్తి అరుణసారిక జాతీయజెండాను ఎగురవేశారు.

నాగాయలంక:భారత గణతంత్ర దినోత్సవం వేడుకలు నాగాయలంకలో ఎస్సీఎస్టీ కమిటీ ఆధ్వర్యంలో నాగాయలంక సెంటర్‌లో ఉన్న డా.బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మోపిదేవి: మోపిదేవిలో కూటమి పార్టీల ఆధ్వర్యంలో స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద ఉన్న మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండల టీడీపీ అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, రావి నాగేశ్వరరావు, జనసేన నాయకులు బాదర్ల లోలాక్షుడు, భోగిరెడ్డి సాంబశివరావు, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు సనకా ప్రశాంత్ తదితరులు విగ్రహాల వద్ద నివాళులర్పించారు.

ఘంటసాల: స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో సుబ్బారావు, తహసీల్దార్ కార్యాలయం వద్ద డీటీ కనకదుర్గ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తొలుత గాంధీజీ, డా.బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ వేమూరి రజని కుమారిపాల్గొన్నారు.

నాగాయలంక: 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నాగాయలంక ప్రధాన సెంటర్‌లో జనసేన నాయకులు మండలి వెంకట్రామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత చేతులమీదుగా 100 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కూటమి నాయకులు బోనం పాపారావు, తోట మానస, తోట రత్నారావు, తోట శ్రీనివాస్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

కోడూరు: కోడూరు పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ వెన్నా షైని అధ్యక్షతన, ఉల్లిపాలెం పాఠశాలలో హెచ్‌ఎం రజని అధ్యక్షతన జాతీయ పతాకాలు ఆవిష్కరించి మిఠాయిలు పంచారు.

చల్లపల్లి: చల్లపల్లి తహసీల్దార్ డి.వనజాక్షి, ఇన్‌ఛార్జి ఎంపీడీవో రవిశంకర్, సీఐ కె.ఈశ్వరరావు, ఎస్ఐ పిఎస్‌వి.సుబ్రహ్మణ్యం, ఈవో పివి.మాధవేంద్రరావులు జాతీయపతాకాలను ఆవిష్కరించారు.

అవనిగడ్డ రూరల్: పులిగడ్డ గురుకుల విద్యాలయంలో ప్రిన్సిపల్ ఎస్‌టీపీ.కుమార్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జాతీయ పతాకావిష్కరణ చేసి, గాంధీజీ, డా.బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

అవనిగడ్డ: అవనిగడ్డలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అవనిగడ్డ గాంధీక్షేత్రంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మహాత్మాగాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులతో మాట్లాడారు. డీఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ విద్యశ్రీ, అవనిగడ్డ పోలీస్ స్టేషన్ వద్ద సీఐ యువకుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు. రెడ్‌క్రాస్ కార్యాలయం వద్ద తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు జాతీయ జెండాను ఎగురవేయగా, సొసైటీ జిల్లా వైస్ ఛైర్మన్ వంగర శేషగిరిరావు, మండల వైస్ ఛైర్మన్ గరికపాటి హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పెడన రూరల్ : మండల పరిషత్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏవో జి శిరీష జాతీయ జండా ఎగురవేశారు. ఎంపీపీ రాజులపాటి వాణి, ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. నడుపూరు, నందమూరు, మడక, చెన్నూరు,ఉరివి, కమలాపురం, బల్లిపర్రు, జింజేరు పంచాయతీలలో, పాఠశాలల్లో, అంగన్‌వాడి కేంద్రాలలో జాతీయ జండాలు ఎగురవేశారు.

అవనిగడ్డ: గణతంత్ర దినోత్సవం సందర్భంగా దివి సబ్ డివిజన్ ఇరిగేషన్ శాఖలో ఏఈలుగా పని చేస్తున్న దోవారి విజయ్, పొన్నూరు రవితేజ, లాక్ సూపరింటెండెంట్ వరప్రసాద్‌లను ఇరిగేషన్ డీఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు ఘనంగా సత్కరించారు. ఆదివారం మధ్యాహ్నం ఇరిగేషన్ కార్యాలయంలో నిర్వహించిన అభినందన కార్యక్రమం నిర్వహించారు.